ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 27-07- 2026 | సంపుటి: 17, సంచిక: 114, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

## నియంతృత్వ పోకడలతో ఏదీ సాధించలేం : అన్నా హజారే



మహారాష్ట్ర, జులై 26: సమస్యలు ఏవైనా సరే హింస ద్వారా కాకుండా శాంతియుతమైన చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పరిణామాలపై, విద్యార్థుల నిరసనలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వాలకు, నాయకుల మొదటి ధ్యేయం కావాలని ఆయన అన్నారు. ఉద్రిక్తతలు సృష్టించడం.. నియంతృత్వ ధోరణితో ఏమీ సాధించలేమని అన్నా హజారే తెలిపారు. ఇప్పటి వరకు తాను 22సార్లు నిరాహార దీక్ష చేశానని.. ఎన్నడూ హింసను ఆశ్రయించలేదని వెల్లడించారు. శాంతియుత ఆందోళనలే (గ్రామసభ, సమాచార హక్కు, లోక్‌పాల్) శాసనపరమైన మార్పులు తీసుకురావడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. తాను చేపట్టిన శాంతియుత నిరసనల కారణంగా.. 10 చట్టాలు అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.

ప్రభుత్వాలు, నేతలు పౌరుల మాట వినాలని.. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని హజారే సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రెండు అడుగులు ముందుకు వేయాల్సి వచ్చినా.. అది తప్పేమి కాదని పేర్కొన్నారు. మన నిర్ణయాలు ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా ఉండటమే ముఖ్యమన్నారు. మంత్రుల రాజీనామా వంటి డిమాండ్లను సైతం శాంతియుత పద్ధతిలో సాధించుకోవాలని ఆయన సూచించారు. హింసాత్మక నిరసనల కంటే శాంతియుత పద్ధతిలో చేపట్టే నిరసనలు, చర్చలే ప్రజల్లో, పాలనలో మార్పు తీసుకువస్తాయన్నారు. ఎంతటి పరిస్థితులు ఎదురైనా హింసను మాత్రం ఆశ్రయించొద్దని ప్రజలకు, యువతకు, ప్రభుత్వానికి అన్నా హజారే సూచించారు.

# 150 ఏళ్ల నాటి కరువు పరిస్థితి

### తక్కువ నీటితో సాగయ్యే పంటలే మేలు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి) ప్రపంచంపై ప్రకృతి చాలా తీవ్రంగా దాడి చేసిందని, 150 సంవత్సరాల్లో లేని కరువు పరిస్థితి కనిపిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరరైన ఆయన మాట్లాడారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో మనదేశానికి వచ్చే నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దీంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. దీంతో రానున్న మార్చి, ఏప్రిల్ నెలల దాకా దుర్భిక్ష ప్రభావం ఉండవచ్చునన్నారు. తెలంగాణలో సరైన వర్షాలు కురవవని ఐఎండీ, ప్రపంచ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. వచ్చే నెలలో అంతంత మాత్రంగా కురిసే వర్షాలు మెట్ట పంటలకు ఉపయోగపడవచ్చునన్నారు. వరి సాగుకు చాలా కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ కాలంలో తక్కువ సాగునీటితో చేతికొచ్చే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి పంటలను సాగుచేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. కాగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు నాణ్యమైన్త సవలు అందించాలని అధికారులను ఆదేశిం చారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు చేపట్టాలని ఒక ప్రకటలో సూచించారు. మార్కెట్ కమిటీల పనితీరును సమగ్రంగా పరిశీలించేందుకు ఆరు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు వారం రోజులపాటు తనిఖీ చేస్తాయని పేర్కొన్నారు.

**27 నుంచి రైతు వేదికల్లో విత్తన మేళా**

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగుకు అనువైన ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతు వేదికలో 4 నుంచి 5 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.



## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సైబర్ మోసాలు

హైదరాబాద్, జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదివారం పేర్కొన్నారు. రూ.10 వేలు ఈఎండీ చెల్లింపుల పేరుతో నకిలీ కాల్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని, డబ్బులు చెల్లిస్తే ఇళ్లు ఇప్పిస్తామంటూ చెప్పేవాళ్ల మాటలు నమ్మొద్దు అని సజ్జనార్ తెలిపారు.

చివరి తేదీ అంటూ భయపెట్టి డబ్బులు కాజేసేస్తున్నారని, నేరరహిత, సురక్షితమైన హైదరాబాద్ కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. అవకాశం దొరకకపోతే నేరస్తులు ప్రవేశించలేరని, తరచుగా వ్యక్తుల నిర్లక్ష్యమే నేరాలకు ఆస్కారం కల్పిస్తుంది. ఇంటి పని కోసం సహాయకులను నియమించుకునే ముందు వారి వివరాలను సరిగ్గా సరిచూసుకోవడం, నేపథ్య తనిఖీలు చేయడం తప్పనిసరి అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే, ఏదైనా అనుమానాస్పద కదలికలు, ఇంటి తాళాలు పోవడం లేదా ఇంటి పనివారు అకస్మాత్తుగా కనిపించకుండా పోవడం వంటివి జరిగితే, వెంటనే 'డయల్ 100'కు కాల్ చేయడం, హైదరాబాద్ సిటీ పోలీస్ వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్ 94906 16555కు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# గొడ్డలి పార్టీ ట్రాప్‌లో పడొద్దు: సీఎం చంద్రబాబు



అమరావతి జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి) కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేపటి నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని గుర్తు చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో విజయం సాధించామని, గత ప్రభుత్వ విధానాల కారణంగానే అప్పటి అధికార పార్టీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. టీడీపీతో పాటు కూటమి పార్టీల సమిష్టి పోరాటం, ఎన్నికల వ్యూహాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడేలా పాలన సాగిస్తున్నామని, ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు.

'అనుచరులు కాదు.. పార్టీకి నాయకులు కావాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా వ్యవహరించాలని నేతలకు సూచించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఇంటింటికి వెళ్లినట్లే, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులంతా అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉన్నప్పటికీ, ఏమరుపాటు వద్దని, ప్రజలకు నచ్చని పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, 'గొడ్డలి పార్టీ' విధానాల వల్ల యువత ఎలా నష్టపోయిందనే అంశాలను కూడా వివరించాలని సూచించారు.

కేవలం డబ్బుతో ప్రజల ఆదరణ పొందలేమని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ ప్రత్యర్థి పార్టీ విధానాలను ఎండగట్టాలని అన్నారు. గొడ్డలి పార్టీ ఇప్పటికీ సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించిన చంద్రబాబు, ప్రజలతో నిరంతరం మమేకమైతే అలాంటి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టవచ్చని పేర్కొన్నారు. అగ్రస్థాయి నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండటాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదివారం కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నూతనంగా నియమితులైన అదనపు బాధ్యతలు చేపట్టారు. కేంద్ర మంత్రిమండలి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ సమర్పించిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన తర్వాత, శనివారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలు అప్పగించారు. "ప్రధాన మంత్రి సూచన మేరకు, క్యాబినెట్ మంత్రి ప్రహ్లాద్ జోషికి ఆయన ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలతో పాటు విద్యా శాఖ బాధ్యతలను కూడా అప్పగించాలని రాష్ట్రపతి ఆదేశించారని రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన పేర్కొంది. కర్ణాటకలోని ధార్వాడ్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైన కేంద్ర మంత్రి జోషి, ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, అలాగే నూతన పునరుత్పాదక ఇంధన శాఖల బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గత పదవీకాలంలో ఆయన బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా, అలాగే పరీక్షలలో అవకతవకలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను 'దేశ వ్యతిరేక శక్తులు' దుర్వినియోగం చేయకుండా ఉండేలా చూసేందుకు తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. పోటీ పరీక్షలలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా వారాలుగా జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఈ రాజీనామా జరిగింది. విద్యార్థులు పరీక్షా విధానంలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం, సంస్కరణలు కావాలని డిమాండ్ చేస్తున్నారు.

## కలం కౌంటర్




## షర్మిలకు విజయవంతంగా శస్త్ర చికిత్స

### త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శనివారం హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో చేసిన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఇటీవల



కొద్దిరోజులు తీవ్ర కడుపునొప్పితో బాధపడిన ఆమె ఉదయం ఆస్పత్రిలో చేరగా వైద్యులు వెంటనే పరీక్షలు జరిపి.. శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడ ఉందని ధ్రువీకరిస్తూ ఏపీసీసీ అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది. కాగా, ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు.. షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. షర్మిల సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ కూడా షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## యువతకు హామీలిచ్చి మోసం చేసిన చరిత్ర మీది



హైదరాబాద్, జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి) విద్యార్థుల విజయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు అని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. యువతకు ఇచ్చిన హామీలపై ఎక్కడ నిలదీస్తారోనని మీరే ఊరేగింపులు చేస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ యువతకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిన చరిత్ర మీది అని, ఇకనైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తెలంగాణ యువత మిమ్మల్ని గద్దె దించటం ఖాయమని కవిత హెచ్చరించారు.

36 రోజుల పాటు ఉద్యమం చేసి కేంద్రం దిగి వచ్చేలా విద్యార్థులు పోరాటం చేశారని, తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన స్థితి తెచ్చారు. వెయ్యి శాతం ఇది విద్యార్థులు సాధించిన ఘన విజయం అని కవిత గుర్తు చేశారు. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నించటం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ఫెయిల్యూర్స్ ను విద్యార్థులు ఎక్కడ నిలదీస్తారోనని, విద్యార్థుల ఘనతను తాము సాధించినట్లు నాలుగు గంటల పాటు నగర వీధుల్లో ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నాయకులు ముందుగానే కొవ్వొత్తుల ర్యాలీ ఊరేగింపు చేశారని ఆరోపించారు. విద్యార్థులు, యూత్ ను పట్టించుకోని ముఖ్యమంత్రి 21 ఏళ్లకే యువత పార్లమెంట్ లో ఉండేలా బిల్లు తెస్తామని చెబుతున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు.



## సెంచరీతో చెలరేగిన నిహాల్ రెడ్డి.. సౌత్ సెంట్రల్ రైల్వే 305 పరుగులు

సికింద్రాబాద్:జులై 26:ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని స్పాట్‌లైట్ క్రికెట్ గ్రౌండ్స్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్ల మధ్య జరుగుతున్న రెండు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో హైదరాబాద్ ఆటగాడు నిహాల్ రెడ్డి శతకంతో మెరిశాడు. నిహాల్ రెడ్డికి తోడు గుగులోత్ చంటి శ్రీ అర్ధసెంచరీతో రాణించడంతో, మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జట్టు 305 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత బ్యాటింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించిన నిహాల్ రెడ్డి 117 బంతుల్లో 3 సిక్సర్లు, 10 ఫోర్ల సాయంతో 111 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మైదానంలో నలువైపులా పరుగుల వర్షం కురిపిస్తూ బాధ్యతాయుత మైన ఆటతీరుతో జట్టుకు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. మరోకవైపు గుగులోత్ చంటి 60 బంతుల్లోనే 9 ఫోర్లతో ధాటిగా ఆడి వేగవంతమైన అర్ధసెంచరీ సాధించాడు.యువ క్రీడాకారులు రాణించడం తో జట్టు గెలిపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి - రోజాదేవి

కూకట్ పల్లి, జులై 26, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు సూచనల మేరకు ఆదివారం ఎస్‌ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, వెంకటేశ్వర్ నగర్ (33, 34, 35 బ్లాక్‌లు), మాధవరం నగర్ కాలనీ, నాగార్జున స్కూల్ మరియు కమల ప్రసన్న నగర్ బూత్‌లను (ఏ ఈ ఆర్ ఓ ) అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వహీద్ అలీ తో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శ్రీమతి మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా



రోజా దేవి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరికి తన ఓటు హక్కు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్హులైన వారి పేర్లు నమోదు చేయడం, తప్పులు సరిచేయడం, అవసరమైన మార్పులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలు కూడా ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత బూత్ లెవల అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, జగదీష్ గౌడ్, రవీందర్ రావు, ప్రవీణ్, బాబు, మధు, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ 320 బి అధ్యక్షులు గా శైలజా నాయర్

**-లయన్స్ ఇంటర్నేషనల్ 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం**

**-బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీ**

**-ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి**

**-సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి**

కూకట్ పల్లి, జులై 26, ప్రజా కలం ప్రతినిధి:

లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సేవలకు జాతీయ గుర్తింపు

## -గాదె నరేందర్ రెడ్డికి జాతీయ కార్మిక రత్న అవార్డు

యాదాద్రి జూలై 26 ప్రజాకలం:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు, కార్మిక నాయకుడు,బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె నరేందర్ రెడ్డికి జాతీయ కార్మిక రత్న అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ జాతీయ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,బహుజన సాహిత్య అకాడమీ




జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కలిసి గాదె నరేందర్ రెడ్డికి జాతీయ కార్మిక రత్న అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం,అభివృద్ధి కోసం గత అనేక సంవత్సరాలుగా గాదె నరేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్మిక రత్న అవార్డుతో సత్కరించడం అభినందనీయమని అన్నారు. అవార్డు అందుకున్న అనంతరం గాదె నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,కార్మికుల హక్కులు,సంక్షేమం కోసం తాను చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమిషనర్ భూపాల్,ఆరు రాష్ట్రాల బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు,వివిధ సంఘాల ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో దక్షిణ మధ్య రైల్వే భద్రత మరింత పటిష్ఠం

## కొమర వెల్లి కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పర్యవేక్షణ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:

26 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఆధునిక డ్రోన్ సర్వైలెన్స్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తోంది. రైల్వే స్టేషన్లు, ట్రాక్‌లు, యార్డులు తదితర కీలక ప్రాంతాలపై డ్రోన్‌ల ద్వారా నిరంతర నిఘా నిర్వహిస్తూ భద్రతను మరింత పటిష్ఠం చేస్తోంది. హైదరాబాద్ డివిజన్‌లో మహిళా ఆర్‌పీఎఫ్ సిబ్బందితో ఏర్పాటు చేసిన "పింక్ పట్రోల్" ప్రత్యేక డ్రోన్ బృందం ఎంఎంటీఎస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ట్రాక్‌ల వద్ద పర్యవేక్షణ చేపట్టి ప్రయాణికుల రక్షణకు సేవలందిస్తోంది. డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, చోరీలు, విధ్వంసక చర్యలను



ముందుగానే గుర్తించి అధికారులను అప్రమత్తం చేయడం, భారీ రద్దీ, పండుగలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో భద్రతను పర్యవేక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో రియల్‌టైమ్ వీడియోను అందించి ఆర్‌పీఎఫ్ బృందాలు వేగంగా స్పందించేలా సహకరించడం వంటి బాధ్యతలను ఈ బృందం నిర్వహిస్తోంది. హైదరాబాద్ డివిజన్ సీనియర్ డీఎస్సీ దేబస్మిత సి. బెనర్జీ పర్యవేక్షణలో ఎస్ఐ/ఆర్‌పీఎఫ్ చందిని,మహిళా కానిస్టేబుళ్లు సంకీర్తన,సౌజన్య, హిందూ, డి.అరుణ, జె.అరుణ,అలాగే ప్రదీప్, షముద్దీన్‌లతో కూడిన పింక్ పట్రోల్ బృందం కొమరవల్లి పుణ్యక్షేత్రం కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా డ్రోన్‌ల సహాయంతో రాళ్ల దాడులు, ఇతర అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు ప్రత్యేక నిఘా నిర్వహించింది.

డ్రోన్ సాంకేతికత వినియోగంతో రైల్వే భద్రత మరింత సమర్థవంతంగా మారడంతో పాటు, ప్రమాదాలు మరియు అవాంఛనీయ ఘటనలను ముందుగానే గుర్తించి నివారించే అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని రైల్వే అధికారులు తెలిపారు.

# కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

## సిద్దిపేట--మనోహరాబాద్ మార్గంలో భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:

26 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి మరియు సి.అంజి రెడ్డి,జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,అలాగే దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు కార్గిల్ అమర వీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల పాటు



మౌనం పాటించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు ప్రసంగిస్తూ, మనోహరాబాద్--సిద్దిపేట మార్గంలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ కొత్త రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కొమురవెల్లి స్టేషన్ ప్రారంభం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ స్టేషన్ ఆధునీకరణ, హైదరాబాద్, కాచిగూడ, కాజీపేట, వరంగల్ స్టేషన్ల పునరాభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, డబ్లింగ్, మూడవ లైన్ పనులు, 5 వందే భారత్ మరియు 6 అమృత్ భారత్ రైళ్ల ప్రవేశం, అలాగే తెలంగాణకు 3 హై-స్పీడ్ రైలు ప్రాజెక్టులు మంజూరు చేయడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కొమురవెల్లి స్టేషన్ నుంచి ఆలయానికి షటిల్ బస్సు సేవలు తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీఆర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, కొత్త స్టేషన్‌లో వెయిటింగ్ హాల్, ప్లాట్‌ఫాం షెల్టర్లు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు వంటి ఆధునిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఇవి ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో మళ్లీ పందుల సంచారం..

## - పట్టణ ప్రజలు ఆందోళన -14, 15వ వార్డుల్లో మళ్లీ దర్శనమిస్తున్న పందులు

## -తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి

గజ్వేల్: 26 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 14, 15వ వార్డుల్లో గత కొన్ని రోజులుగా పందుల సంచారం విపరీతంగా పెరిగిపోయి, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వార్డుల్లో పదుల సంఖ్యలో పందులు స్వేచ్ఛగా తిరుగుతుండటంతో అపరిశుభ్రత పెరిగిపోవడమే కాకుండా, రాత్రి సమయంలో రోడ్లపై వెళ్లే వాహనదారులకు, స్థానికులకు ప్రమాదకరంగా పరిణమించాయి. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పందుల పెంపకాన్ని ఊరి చివర లేదా జనావాసాలకు దూరంగా ఉండే ప్రాంతాలలో మాత్రమే చేపడతారు. కానీ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లాంటి మున్సిపాలిటీలో మాత్రం నివాస గృహాలు ఉన్న వార్డుల్లోనే పందులు సంచరిస్తుండటం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందనే భయం ప్రజలను వెంటాడుతోంది. గతంలో కూడా ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, కొద్ది రోజులు మాత్రమే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, ఆ తర్వాత మళ్లీ పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి, నివాస ప్రాంతాల్లో తిరుగుతున్న పందులను వెంటనే మున్సిపల్ పరిధి దాటించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని 14, 15వ వార్డుల ప్రజలు కోరుతున్నారు.



# దేశంలో తొలి రిజర్వేషన్ల ప్రదాత సాహు మహారాజ్

## -ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి

పెద్దపల్లి,జూలై 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దేశంలోనే తొలిసారిగా రిజర్వేషన్ల ఫలాలను అందించి,సామాజిక న్యాయానికి బలమైన బాటలు వేసిన మహానీయుడు ఛత్రపతి సాహు మహారాజ్ చారిత్రక దినోత్సవాన్ని పెద్దపల్లి పట్టణంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



అత్యంత ఘనంగా నిర్వహించారు.?స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం,నాయకులు కేక్ కట్ చేసి ఈ వేడుకను సంబరంగా జరుపుకున్నారు.??ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ 1894లో కోలాపూర్ సంస్థాన పాలకుడిగా ఉన్న కాలంలోనే సాహు మహారాజ్ వెనుకబడిన వర్గాలకు ఏకంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించి దేశ చరిత్రలోనే సామాజిక విప్లవానికి నాంది పలికారని కొనియాడారు. కేవలం రిజర్వేషన్లతోనే సరిపెట్టకుండా విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమని నమ్మి,1901లో జైన్ విద్యార్థుల వసతి గృహం మరియు విక్టోరియా మరాఠీ-కాపు వసతి గృహాన్ని,1906లో మహమ్మదీయ విద్యార్థుల వసతి గృహాన్ని,1908లో మిస్ క్లార్క్ వసతి గృహాన్ని ప్రారంభించి అన్ని వర్గాల విద్యార్థులకు వసతి,విద్యా అవకాశాలను అప్పట్లోనే విస్తరించారని ఆయన వివరించారు.అంతేకాకుండా,సమాజంలో వేళ్లూనుకుపోయిన అస్పృశ్యత నిర్మూలనకు ఆయన విశేషంగా కృషి చేశారని,దళితులపై వివక్ష చూపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తూ సమాజంలో అందరూ సమానులే అనే భావనను బలంగా నెలకొల్పారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి కొమురయ్య, కొంతంరాజు,శివరాత్రి సరూప,ఈర్ల చిలకమ్మ,మెండే లక్ష్మి,ఎండీ మొబీన్,కోరెపు మల్లేష్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సాహు మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఓటరు జాబితా సవరణలో బిఎల్ఏల పాత్ర కీలకం

## -బీజేపీ రాష్ట్ర కన్వీనర్ అంటోని రెడ్డి

పెద్దపల్లి,జూలై 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఏ ల పాత్ర అత్యంత కీలకం..ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి బూత్‌లోనూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలి అని బీజేపీ లీగల్ సెల్



రాష్ట్ర కన్వీనర్,ఎస్.ఐ.ఆర్ రాష్ట్ర కన్వీనర్ అంటోని రెడ్డి పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.ఆర్.గార్డెన్స్‌లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ బిఎల్ఏ-2ల సమావేశంలో ఆయన,రాష్ట్ర నాయకులు,ఎస్.ఐ.ఆర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గొట్టిముక్కుల సురేష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి బూత్‌లో జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను సరిదిద్దాలని,ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరిన.ఈ కార్యక్రమంలో బిఎల్ఏ-1బెజ్జంకి దిలీప్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,కాసాగోని నిర్మల,కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,బీజేపీ మండల పదాధికారులు,వివిధ మోర్చాల బిఎల్ఏ-2లు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులను సమానత్వ దృక్పథంతో చూడాలి..

## -మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్

## -దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

వెల్గటూర్ జులై 26, ప్రజాకలం ప్రతినిధి:

దివ్యాంగులను సానుభూతితో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులో పలు జిల్లాలకు సంబంధించిన 90 మంది దివ్యాంగులకు నియో ఫ్లై బోల్ట్ పవర్ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలుకూడా సామాజిక బాధ్యతలో ఇలాంటిసేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. వారిని మానవతా దృక్పథంతో కాకుండా సమానత్వ దృక్పథంతో చూసి వారి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.





# గ్రామగ్రామాన కమలం వికసిస్తోంది

## -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి

## -బీజేపీలోకి భారీ చేరికలు

పెద్దపల్లి,జూలై 26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలన,సంక్షేమ పథకాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీలోకి వలసల ప్రవాహం కొనసాగుతోంది.తాజాగా పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ ఎస్సీ కాలనీలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది.

బీఎస్పీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు మామిడిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు,స్థానికులు ఇతర పార్టీల వీడారు.ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరంతా అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసుల సమక్షంలో కొత్తగా పార్టీలోకి అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికీ నాయకులు ఘనంగా కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని తెలిపారు.మోడీ సుపరిపాలనపై ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని,అందుకే గ్రామగ్రామాన కమలం వికసించే దిశగా ఈ భారీ చేరికలు సాగుతున్నాయని వారు కొనియాడారు.కేంద్ర ప్రభుత్వ పాలనా వైభవానికి ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా బీజేపీ జెండా నీడన చేరుతుండడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బొజ్జ సంపత్,బడుగు శ్రీను,గ్రామ నాయకులు సంక్యల నరసయ్య,కొక్కుల భద్రయ్య,వడ్నాల శేఖర్,గూడూరి నరేష్,సంపత్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కరీంనగర్ : కరీంనగర్ లోఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయా లని సూచించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలి టీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి-ఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి-జంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువు నీటిని గంగాధర, చొప్పదండి మండలాల తాగునీటి అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు

# అర్హులకు అన్యాయం - ఆప్తులకు లబ్ధి

## -ప్రచారం లేదు.. పారదర్శకత అంతకంటే లేదు

## -పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వేలం బాగోతం







**పెద్దపల్లి,జూలై 25:**
**(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో నెలకొన్న ఒక వార్త ఇప్పుడు స్థానిక వ్యాపార వర్గాలలో తీవ్ర చర్చనీయాంశమైంది.మార్కెట్ ఆవరణలో రోడ్డును ఆనుకుని ఉన్న ప్రతిష్టాత్మకమైన13 ఖాళీ దుకాణాలను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు అధికారులు ప్రకటించారు .ఈ ప్రకటన వెనుక ఒకవైపు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే అధికారిక అడుగులు కనిపిస్తుండగా,మరోవైపు దీని వెనుక జరుగుతున్న తతంగంపై తీవ్ర విమర్శలు,అనుమానాల మేఘాలు అలుముకున్నాయి. అధికారులు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం..టెండర్ షెడ్యూళ్ల విక్రయం ఈనెల 26 నుంచి 31 వరకు కొనసాగనుంది. ఒక్కో షెడ్యూల్ ధరను రూ.3వేలుగా నిర్ణయించగా,టెండర్ల దాఖలు చేయడానికి ఈనెల 31మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఇచ్చారు.ఇక అసలైన ఘట్టమైన బహిరంగ వేలాన్ని ఆగస్టు 3న ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర ప్రకారం ఒక్కో దుకాణానికి నెలవారీ అద్దె రూ.15,472 కాగా,ఈఎండీ కింద రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.అర్హులైన ఆసక్తి గల వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

**అనుమానాల నీడలో వేలం ప్రక్రియ**

ఈ వేలం ప్రకటన కాగితాల మీద బాగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న తీరుపైనే విమర్శల వర్షం కురుస్తోంది. మార్కెట్ ఆవరణలోని కీలకమైన ఈ దుకాణాలను అద్దెకు ఇస్తున్నారనే విషయం పెద్దపల్లితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని నిజమైన వ్యాపారులకు, నిరుద్యోగ యువతకు తెలియకుండా గోప్యంగా ఉంచారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.అసలు వేలం ఎప్పుడు జరుగుతుంది..దరఖాస్తుల స్వీకరణ గడువు ఎప్పటి వరకు ఉంది..అనే కనీస సమాచారం కూడా చాలా మందికి చేరలేదు.

**కొందరికే మేలు చేసేలా గుట్టుచప్పుడు కాకుండా**

ప్రభుత్వ ఆస్తుల వేలం అంటే ఏకంగా పత్రికా ప్రకటనలు,విస్తృత ప్రచారం ఉండాలి. కానీ,ఇక్కడ మాత్రం ఏదో తూతూ మంత్రంగా వేలం తంతు ముగించేలా సంబంధిత అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే గుసగుసలు మార్కెట్ వర్గాల్లో కోకొల్లలుగా ఉన్నాయి.వాస్తవానికి 13 దుకాణాలకు వేలం వేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణకు తగినంత వ్యవధి ఇవ్వాలి.కానీ,హడావుడిగా షెడ్యూల్ పూర్తి చేసి,కొద్దిమందికి మాత్రమే సమాచారం అందించి,వారిద్దరి మధ్యే లేదా రహస్యంగా వేలం ముగించేలా పావులు కదుపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

నిజానికి మార్కెట్ రోడ్డుపై ఉండే ఈ దుకాణాలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది.పోటీ ఎంత ఎక్కువగా ఉంటే ప్రభుత్వానికి ఖజానా రూపంలో అంత ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. కానీ,ప్రచారం చేయకుండా సమాచారాన్ని కట్టడి చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి,కొందరికి మాత్రమే లబ్ధి చేకూర్చేలా ఈ వేలం ప్రక్రియ సాగుతోందనే ఆరోపణలు సర్వత్రా వెలువడుతున్నాయి.ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,ఈ వేలం ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని...పారదర్శకత లోపించకుండా అందరికీ సమాచారం అందేలా వేలం గడువును పొడిగించి,నిబద్ధతతో బహిరంగ వేలం నిర్వహించాలని స్థానిక వ్యాపారులు,ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

# గ్రేటర్ ఎన్నికలకు కోర్టు మోకాలడ్డు

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సన్నాహాల్లో మునిగి తేలుతున్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఊహించని షాక్ ఇచ్చింది. జీహెచ్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై హైకోర్టు తాత్కాలిక స్టే విధించడంతో అధికార వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. వార్డుల పునర్విభజన ప్రక్రియను చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం పూర్తి చేసి, సరిహద్దులను శాస్త్రీయ పద్ధతిలో పునర్నిర్ణయించేంత వరకు ఎలాంటి ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం కఠినంగా ఆదేశించింది. రాజధాని నగరంపై పట్టు సాధించాలని భావిస్తున్న హస్తం పార్టీకి ఈ న్యాయపరమైన చిక్కు అతిపెద్ద రాజకీయ ఎదురుదెబ్బగా మారింది.ఈ వివాదానికి ప్రధాన మూలం ఇటీవల జీహెచ్ఎంసీ ఆదరాబాదరాగా చేపట్టిన వార్డుల విభజన ప్రక్రియలోని అవకతవకలే. మున్సిపల్ చట్టాల ప్రకారం ప్రతి వార్డు సరిహద్దు నిర్ణయం అనేది కేవలం ఆయా ప్రాంతాల జనాభా ప్రాతిపదికన, సమతుల్యత దెబ్బతినకుండా జరగాలి. కానీ, ప్రస్తుతం చేపట్టిన పునర్విభజన తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 లోని సెక్షన్ 6 స్ఫూర్తికి సంపూర్ణంగా విరుద్ధంగా ఉందంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఆధారాలు న్యాయస్థానాన్ని సంతృప్తిపరిచాయి.




శాస్త్రీయ ప్రాతిపదికను పక్కనబెట్టి, కొన్ని ప్రాంతాలలో జనాభాను విపరీతంగా పెంచేసి, మరికొన్ని చోట్ల కుదించి వేయడం తీవ్రమైన అభ్యంతరాలకు దారితీసింది.ఈ పరిణామం వెనుక అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనం వెతుక్కునే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు ఇప్పుడు గట్టిగా బలపడుతున్నాయి. హైదరాబాద్ పరిధిలో సాంప్రదాయకంగా ప్రతిపక్షాలైన బిఆర్ఎస్ , బీజేపీ, ఎంఐఎం బలంగా ఉన్న ఓటు బ్యాంకులను చెదరగొట్టేందుకే వార్డుల సరిహద్దులను తమకు అనుకూలంగా మార్చుకున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్‌కు ప్రయోజనం చేకూర్చేలా ఓటర్లను, ప్రాంతాలను రాత్రికి రాత్రే అటు ఇటూ మార్చడం ద్వారా ఎన్నికల మేజిక్ చేయాలని చూశారన్న వాదనలకు కోర్టు బ్రేక్ ఇవ్వడంతో ప్రతిపక్షాలకు పెద్ద రాజకీయ ఆయుధం దొరికినట్లయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారాన్ని ఉపయోగించి వార్డుల సరిహద్దులను మార్చడం కొత్తేమీ కాకపోయినా, చట్టపరమైన నిబంధనలను, నిబంధన పత్రాలను పూర్తిగా తొక్కిపట్టడం కాంగ్రెస్‌కు రివర్స్ కొట్టింది.



## వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగా రావుకు ఘన సన్మానం

కరీంనగర్ ప్రతినిధి జులై 26 (ప్రజాకలం)

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు నియమితులైన సందర్భంగా కరీంనగర్‌లో పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘ పెద్దలు పాల్గొని జువ్వాడి నర్సింగ్‌రావుకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం వెలమ సమాజానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో వెలమ కార్పొరేషన్ ద్వారా సమాజ అభ్యున్నతికి మరిన్ని సేవలు అందాలని ఆకాంక్షించారు.

## మెట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురికి గాయాలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 26 (ప్రజా కలం): పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. నిజామాబాద్ వైపు నుంచి కోరుట్ల దిశగా వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మల్లికార్జున్ అనే వ్యక్తికి కాలు విరగగా, మరో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## యువత ఐక్యతతో చారిత్రక విజయం

### -విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్

పెద్దపల్లి,జూలై 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పరీక్షా పత్రాల లీకేజీలు,నిరుద్యోగం మరియు విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ



దేశవ్యాప్తంగా యువత చేపట్టిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం చారిత్రక విజయం సాధించిందని,ఈ ఉద్యమ ఉధృతికి తలొగ్గి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం పట్ల విద్యార్థి నాయకుడు పెరుమాండ్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు.మే 15న సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అభిజిత్ డిప్కే ఆధ్వర్యంలో సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన ఈ సెటైరికల్ ప్రచారం,కేవలం కొన్ని రోజుల్లోనే కోట్లాది మంది నెటిజన్ల మద్దతుతో డిజిటల్ స్క్రీన్ల నుంచి దేశ రాజధాని వీధులకు పాకింది.జూన్ 6 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా ప్రారంభమైన ప్రత్యక్ష ఆందోళనలు పూణే,బెంగళూరు,హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించగా,పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్చుక్ నిరాహార దీక్ష మరియు రైతు సంఘాల మద్దతుతో ఉద్యమం తారస్థాయికి చేరింది.జూలై 20న పార్లమెంట్ మార్చ్ సందర్భంగా యువత ప్రదర్శించిన సాహసం,పోలీసుల లాఠీచార్జీలను సైతం లెక్కచేయని వారి త్యాగాలు పాలకుల మెడలు వంచాయని, యువత ఐక్యతతో సాధించిన ఈ చారిత్రక విజయం దేశ విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా వేసిన అడుగు అని పెరుమాండ్ల సురేష్ అభివర్ణించారు.

## "కల్పిత ఆరోపణలతో సత్యాన్ని అణచలేరు

### - అబద్ధాలు ఎప్పటికీ నిజాలు కాలేవు.
### - వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే నా ఏకైక లక్ష్యం
### - కౌన్సిలర్ మహ్మద్ వసీం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 26 (ప్రజా కలం) కోరుట్ల మున్సిపాలిటీ 32వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ వసీం తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.



డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం తాను రూ.25 వేల రూపాయలు డిమాండ్ చేశానని ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని, రాజకీయ దురుద్దేశంతో తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. తన రాజకీయ జీవితం పారదర్శకత, నిజాయితీ, ప్రజాసేవ అనే మూడు సూత్రాలపై నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు తనను ఎన్నుకున్నారని, అలాంటి సమయంలో వ్యక్తిగత లాభం కోసం వ్యవహరించే ప్రశ్నే లేదన్నారు. వివాదాస్పదంగా మారిన డ్రైనేజీ సమస్య గత 13 ఏళ్లుగా కొనసాగుతోందని, ఆ ప్రాంతంలోని సుమారు 25 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గత మున్సిపల్ పాలకవర్గం కాలం నుంచి సమస్య పరిష్కారానికి కొన్ని కుటుంబాలే అడ్డంకిగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారు విపక్ష రాజకీయాలకు చెందినవారని, ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక ఇలాంటి అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని వసీం విమర్శించారు. ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ ద్వారా వందలాది మందికి సేవలు అందించడంతో పాటు వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నందుకే తనను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు.డబ్బు కోసం ప్రజల విశ్వాసాన్ని అమ్ముకునే వ్యక్తిని నేను కాదు.

నా వార్డు ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని జీవితాంతం నిలబెట్టుకుంటానని, ప్రజాసేవే నా ధ్యేయం, అదే నా శ్వాస అని మహ్మద్ వసీం పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా తప్పుడు ఆరోపణలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చట్టపరంగానూ, రాజకీయంగానూ తగిన సమాధానం ఇస్తానని ఆయన హెచ్చరించారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని సకాలంలో కాపాడిన ధర్మపురి పోలీసులు

### -మొబైల్ లొకేషన్ ఆధారంగా రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద గుర్తించి ప్రాణాలు రక్షించిన పోలీసులు



జగిత్యాల ప్రతినిధి జులై 26 (ప్రజాకలం)

ధర్మపురి మండలంలోని జైన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, ధర్మపురి పోలీసులు సకాలంలో స్పందించి అతని ప్రాణాలను కాపాడారు. పోలీసుల వివరాల ప్రకారం.. సదరు వ్యక్తి తన భార్యకు వాట్సాప్ వాయిస్ మెసేజ్ పంపించి తాను ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ధర్మపురి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి వెంటనే స్పందించి, ఎస్ఐ మహేష్‌తో పాటు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఆ వ్యక్తిని వీలైనంత త్వరగా గుర్తించి సురక్షితంగా రక్షించాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అతని మొబైల్ ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేయగా, రాయపట్నం గోదావరి ఘాట్ పరిసర ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్ఐ మహేశ్, పోలీసు సిబ్బంది గోదావరి నది ఒడ్డున ఆ వ్యక్తి ఆత్మహత్యకు యత్నిస్తున్న సమయంలో అప్రమత్తంగా స్పందించి అతడిని సురక్షితంగా రక్షించారు. అనంతరం అతడికి కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. వ్యక్తి ప్రాణాలను కాపాడడంలో తక్షణ స్పందన, సమయస్ఫూర్తి, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించిన ఎస్ఐ మహేష్, కానిస్టేబుల్ కిరణ్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి ప్రశంసించారు.

## యువత ఉన్నత ఉద్యోగాలు సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలి

### -ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్




పెద్దపల్లి,జూలై 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సింగరేణి ప్రాంత యువత సివిల్స్,గ్రూప్స్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని,విద్యార్థులకు సంస్థ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ అన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని స్నేహసాహితి గ్రంథాలయంలో రైతు సంక్షేమ సమితి మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఐఎఫ్ఎస్ విజేత దహగామ శశాంక్‌తో పాటు కానిస్టేబుల్‌గా ఎంపికైన ప్రవళికలను ఘనంగా సన్మానించి అభినందించారు

ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ఆర్జీ-1జీఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శశాంక్ తల్లిదండ్రులు ఉమామహేశ్వర్,నాగలక్ష్మిలను సత్కరించారు.ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి గనుల ప్రాంతాల నుంచి యువత సివిల్స్, గ్రూప్-1, గ్రూప్-2 వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించడం ఆనందదాయకమని తెలిపారు.శశాంక్ మరియు అతని తల్లిదండ్రులు తమ విజయోత్సవంలో తోడ్పాటునందించిన బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ విజయాలను ఆదర్శంగా తీసుకొని,కష్టపడి చదవడంతో పాటు విలువలతో కూడిన ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని లలిత్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడిమడుగుల మల్లన్న,సి.హెచ్.ఉపేందర్,వేల్పుల నారాయణ,పుట్ట రాజన్న,వేముల అశోక్,జె.వి.రాజు,కార్పొరేటర్లు మహేష్, మేకల సమ్మయ్య, అబ్బాస్,దామెర శంకర్,జ్యోతి,ఆకుల రాజారాం,ములుగు వెంకటేష్,మార్వాడి సుదర్శన్,సల్పాల రమేష్,ఎరుకల రాజయ్య,ఎరుకల పోశయ్య,ఎలకటూరి శంకర్,ఉదయ్ బక్కి,ఎనగంటి శ్రీనివాస్,జమాతే ఇస్లామి ఫసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్‌కు సన్మానం

మెట్‌పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జులై 26 (ప్రజా కలం) మెట్‌పల్లి మైనారిటీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన జాకీర్‌ను ఆదివారం అంబులెన్స్ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు మరింత చేరువగా సేవలందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాకీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ద వాగులో దూకి యువకుడి ఆత్మహత్య..

వెల్గటూర్, జులై 26, ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా, వెల్గటూర్ గ్రామ శివారులో గల పెద్ద వాగులో దూకి పల్లపు భూమన్న (35) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం



ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ గ్రామానికి చెందిన పల్లపు భూమన్న కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో నిత్యం తాగి వస్తు ఇంట్లో విచిత్రంగా ప్రవర్తిస్తూ, కుటుంబ సభ్యులను అకారనంగా దుర్భాషలాడేవాడని తెలిపాడు. ఈ నెల 24న ఇంటి నుంచి బయలుదేరివెళ్లిన భూమన్న, అదే రోజు వెల్గటూర్ గ్రామ శివారులో గల పెద్ద వాగు బ్రిడ్జి పై నుండి నీటిలోకి దూకగా, ఆదివారం అతని శవం లభించినట్లు పేర్కొన్నాడు. మృతుడి భార్య పల్లపు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## విశాల్ మార్ట్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

పెద్దపల్లి,జూలై 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజలకు మరింత మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మార్ట్ షాపింగ్



మాల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి విశాల్ మార్ట్ ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపింగ్ మాల్‌లోని వివిధ విభాగాలను,వస్తువులను ఆయన పరిశీలించారు.మాల్‌కు విచ్చేసిన ప్రభుత్వ విప్ విజయరమణ రావుకి విశాల్ మార్ట్ యాజమాన్యం,సిబ్బంది ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఇలాంటి ఆధునిక మాల్స్ ఏర్పాటవడం ద్వారా స్థానికులకు ఒకే చోట అన్ని రకాల వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన విశాల్ మార్ట్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగుల మల్లయ్య,స్థానిక నాయకులు,పార్టీ శ్రేణులు,విశాల్ మార్ట్ ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

### కొత్తకోట గ్రామంలో పీజీఆర్ఎస్ దరఖాస్తుపై

## తహసీల్దార్ క్షేత్రస్థాయి విచారణ

సి.బెళగల్ :సి.బెళగల్ మండలంలోని కొత్తకోట గ్రామంలో భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద అందిన దరఖాస్తుపై తహసీల్దార్ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన సాయ సావిత్రి దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు సర్వే నంబర్లు 76 మరియు 124లోని భూములను ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. విచారణ సందర్భంగా సంబంధిత భూముల రికార్డులను పరిశీలించడంతో పాటు, భూమి హద్దులు, యాజమాన్య హక్కులు, సాగు పరిస్థితులు మరియు ఇతర సంబంధిత అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన నిర్వహించారు. దరఖాస్తుదారుతో మాట్లాడి ఆమె వాదనను తెలుసుకోవడంతో పాటు, అవసరమైన చోట స్థానికుల నుంచి కూడా వివరాలు సేకరించారు.భూ వివాదాలకు సంబంధించి ప్రభుత్వ రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులు రెండింటినీ సమన్వయం చేసి నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారిక విధానంలో సమర్పిస్తే వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.విచారణ అనంతరం సంబంధిత అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.



# మహిళలు జీవనోపాదులను పెంపొందించుకోవాలి.

**-- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి.**

**-- రెగ్యులర్ సమావేశాలతోనే పారదర్శకత సాధ్యం.**

( వరంగల్/పర్వతగిరి ) జూలై 26, ప్రజాకలం ప్రతినిధి.

మహిళలు గ్రామైక్య సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను వినియోగించుకొని జీవనోపాదులను పెంపొందించుకోవాలని సెర్ప్- డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో వసుంధర రుద్రమదేవి మహాత్మా గాంధీ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివో మహాసభలకు హాజరై మాట్లాడారు. మహిళలు క్రమం తప్పకుండా నెలసరి సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే లావాదేవీలు జరుపుకొని, శిక్షణ పొందిన బుక్కు కీపర్ చేత పుస్తక నిర్వహణ జరిపినట్లయితే ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకత ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఆర్థిక సుస్థిరత సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు పాటుపడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో సంభవిస్తున్న వర్షాభావ పరిస్థితుల కనుగుణంగా ప్రతి ఒక్కరు ప్రతి నీటి చుక్కను ఒడిసిపెట్టి భూగర్భ జలాల నీటిమట్టని పెంచుట కొరకు ఇంటింటికి ఇంకుడు గుంత, వ్యవసాయ భూముల వద్ద నీటి కుంటలను, బోరు బావుల వద్ద రీఛార్జ్ ఫిట్స్ నిర్మించుకోవాలని కోరారు. అర్హత గల నిరుద్యోగ మహిళలకు సంస్కృతిక విహార హసన్పర్తి నందు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్ పై ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యం ఉంటుందని తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా గ్రామ ఐక్య సంఘాల సహాయకులు వార్షిక నివేదికలను చదివి వినిపించారు. అనంతరం హట్య తండా సర్పంచ్ బాదావత్ కిషన్ ను మహిళా సంఘాల ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి పంతంగి రజిత వివోల ప్రతినిధులు మల్లికా సుజాత, సరిత కళ్లెపు కోమల దామెర శాంతమ్మ భూక్యా రజిత ఎం. అరుణ, మానస గౌరారపు, ఇందిరమ్మ వివోఏలు రజిత, అరుణ, విజేందర్, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల చైతన్య బస్సు యాత్ర విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరన.

**-- కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి సతీష్ గౌడ్.**

( వరంగల్/ పర్వతగిరి ) జూలై 26, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం గీత కార్మికులు పోస్టర్ ఆవిష్కరించారు. కార్మికుల తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం (ఖ+ఖూ) ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న అమరుల యాదిలో, గీతన్నల చైతన్య రాష్ట్ర బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండి సతీష్ గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, గీత వృత్తి అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, గీత కార్మిక కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపడుతున్న గీతన్నల చైతన్య




యాత్ర ను ప్రతి గీత కార్మికుడు తన సొంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వారి సంక్షేమం కోసం అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన రూ.4,000 పెన్షన్, ప్రమాద మరణ ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంపు, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్, అలాగే వృత్తి నిర్వహించే ప్రతి గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం వంటి సంక్షేమ హామీలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి గీత కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 17న వర్ధన్నపేట లో ప్రారంభమయ్యే రాష్ట్ర బస్సు యాత్రకు పర్వతగిరి మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి గీత కార్మికులు, యువత, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికుల మండల అధ్యక్షులు బండి సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధం సంపత్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు మండల పుల్లూరి సారయ్య, మండల ఉపాధ్యక్షుడు రంగు వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి కక్కర్ల సాయిలు, గౌడ సంఘం యూత్ ఉపాధ్యక్షుడు బంధారపు రంజిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో (లక్ష్మి కెనాల్) విషాదం

**- నలుగురు యువకులు గల్లంతు -- ముగ్గురి మృతదేహాలు లభ్యం -- మరో వ్యక్తి కోసం ముమ్మర గాలింపు**

**- సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్**





నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 26:

ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ఆదివారం జరిగిన విషాదకర ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సరదాగా విహారయాత్ర కోసం వచ్చిన నలుగురు యువకులు ప్రమాదవశాత్తు వరద కాలువలో జారిపడి గల్లంతయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆర్బాన్ (17) నివాసం బొకర్ , మహారాష్ట్ర , కలీం (24), అమ్ము ఏ నజువత్ (24) , నివాసం ఆటోనగర్ , నిజామాబాద్, అజీమ్ (24), నివాసం ఆటోనగర్ , నిజామాబాద్ , ఖలీంమ్, నివాసం ఆటో నగర్ , నిజామాబాదు కలిసి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా వారు వరద కాలువ సమీపంలో ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి వేగంగా ప్రవహిస్తున్న నీటిలో పడిపోయి గల్లంతయ్యారు. సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.యస్. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. పరిస్థితిని సమీక్షించి, గల్లంతైన వారిని వీలైనంత త్వరగా గుర్తించి బయటకు తీసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. నీటి ప్రవాహం అధికంగా ఉండటం, లోతు ఎక్కువగా ఉండటం వల్ల సహాయక చర్యలకు కొంత ఇబ్బంది ఎదురైనప్పటికీ బృందాలు నిరంతరంగా గాలింపు కొనసాగించాయి.

గాలింపు చర్యల్లో గల్లంతైన నలుగురిలో ముగ్గురి మృతదేహాలను వెలికితీయడం జరిగింది. మరో వ్యక్తి మృతదేహం కోసం గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. సంఘటన స్థలంలో పోలీసు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపడుతున్నారు.

ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీ జాన్ రెడ్డి, ముప్కాల్ ఎస్ఐ సుహాసిని, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సంఘటన స్థలంలో ఉండి సహాయక చర్యలను సమన్వయం చేస్తున్నారు.

ఈ విషాద ఘటన పట్ల నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గల్లంతైన మరో వ్యక్తి కోసం అన్ని వనరులతో గాలింపు చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు విజ్ఞప్తి: వర్షాకాలంలో ప్రాజెక్టులు, బ్యాక్‌వాటర్ ప్రాంతాలు, వరద కాలువలు, చెరువులు, నదుల వద్ద సెల్ఫీలు దిగడం, ఈత కొట్టడం లేదా సరదాగా నీటిలోకి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని, ముఖ్యంగా నీటి లోతు, ప్రవాహం తెలియని ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండి పోలీసు మరియు సంబంధిత శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ రూరల్ సిఐ జాన్ రెడ్డి , ముప్కాల్ ఎస్సై సుహాసిని తదితరులు ఉన్నారు.



# రాజన్న ఆలయానికి నిధులు మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన రుద్రంగి కాంగ్రెస్ శ్రేణులు**



రుద్రంగి, జూలై 26, (ప్రజాకలం ప్రతినిధి)

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరి పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఏఎంసీ చెలుకల తిరుపతి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు మంజూరు చేయడం హర్షించతగ్గ విషమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతలో రూ. 50 కోట్లు, 2024లో రెండవ విడతగా రూ. 100 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేసారు.

ఆ నిధులతోనే ఇప్పటివరకు 45 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, నిన్నటి రోజున మరో రూ. 99 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేసన్తూ జీవో ఇవ్వడం అభినందనీయమన్నారు. వేములవాడను టెంపుల్ సిటీగా చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, దశల వారీగా నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ లకు రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నర్సయ్య, నాయకులు గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, పుటుకపు మహేష్, గుగ్గిళ్ళ వెంకటేష్, దయ్యాల శ్రీనివాస్, మోతే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలి

**-బుత్ లెవల్ ఏజెంట్ల పాత్ర కీలకం**

**-బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ**



రుద్రంగి, జూలై 26, (ప్రజాకలం ప్రతినిధి)

అర్హత గల ప్రతి ఒక్కరి ఓటును కాపాడే భాద్యత బూత్ ఏజెంట్లు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. ఓటు హక్కు కల్పించేందుకు విదివిదానాలు రూపోందిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో SIR బూత్ లెవల్ ఏజెంట్లతో ఆదివారం చల్మెడ లక్ష్మీనరసింహరావు సమావేశం నిర్వహించారు.

బూత్ లెవల్ ఏజెంట్ల (SIR) కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోలింగ్ బూత్ ఏజెంట్లు మరియు సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని 7 పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో చల్మెడ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, SIR కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులేని విధంగా రూపొందించే అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే SIR కార్యక్రమంపై ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బూత్ లెవల్ ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

**-స్నానానికి దిగిన సమయంలో లోతు అంచనా వేయలేక విషాదం**

**-ధర్మవరం గ్రామానికి చెందిన రామచంద్రం మృతి..**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

వాజేడు జూలై 26 (ప్రజా కలం) ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం



గ్రామానికి చెందిన గౌరరపు రామచంద్రం (55) ఆదివారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు అయ్యవారిపేట సమీపంలోని గోదావరి నది శివారుకు వెళ్లాడు. చేపల వేట అనంతరం స్నానం చేయడానికి గోదావరి నదిలోకి దిగిన సమయంలో లోతు అంచనా వేయలేక నీటిలో మునిగి మృతి చెందినట్లు పేరూరు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు

## స్టూడెంట్ లీడర్ జయరాజ్ కు మద్దతుగా మాజీ జెడ్పీటీసీ మెడిశెట్టి రాములు.

(వరంగల్/పర్వతగిరి) జులై 26, ప్రజాకలం ప్రతినిధి :



నిరంతరం విద్య యొక్క ప్రాముఖ్యతని విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులను చైతన్య పరిచే స్టూడెంట్ లీడర్ గారె జయరాజ్ ను కొందరు టార్గెట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు పత్రిక ప్రకటన లో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనిచేసే సామాజిక సేవా దృక్పథం గల వ్యక్తికి రాజకీయాన్ని అంటగట్టడం రాజకీయ కక్షా అని అన్నారు. నిరసన తెలపడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఆ హక్కును కాలరాసే అధికారం ఎవరికి లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో జయరాజుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు తెలిపారు.

## జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన శ్రీరామ్

ఎండపల్లి, జూలై 26 : ( ప్రజా కలం ప్రతినిధి )

ఈనెల 28 నుండి వచ్చే నెల ఆరు వరకు చెన్నైలోని మేయర్ రాధాకృష్ణ హాకీ స్టేడియం లో జరుగు జూనియర్స్ జాతీయస్థాయి హాకీ పోటీలకు శ్రీరామ్ ఎంపికైనట్లుగా జిల్లా హాకీ అసోసియేషన్ అధికారిక కార్యదర్శి మహమ్మద్ హమీద్ తెలిపారు. ఇటీ వల గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు వారు తెలిపారు. హాకీలో మంచి ప్రతిభ కనబరచి అత్యు న్నత స్థాయి పోటీలకు ఎంపిక కావాలనే ఉద్దేశం తో ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన సంఘ శ్రీరామ్ కరీంనగర్ లోని స్టేడియం లో ప్రతిరోజు హాకీ కోచ్ మహమ్మద్ హమీద్ ద్వారా హాకీలో శిక్షణ తీసుకొని రెండుసార్లు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ తెలిపారు. ఇతని ఎంపిక పట్ల జిల్లా, రాష్ట్ర హాకీ అసోసియేషన్ బాధ్యులు సర్దార్ రవీందర్ సింగ్, సర్దార్ సురేందర్ సింగ్, కళ్యాణి, మహమ్మద్ అన్వర్, కాలీద్ తది తరులు అభినందించారు.





## బోల్సాలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

తానూర్, జులై 26(ప్రజా కలం): మండలంలోని ?బోల్సా గ్రామ పంచాయతీ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ సమస్యల నివారణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం గ్రామ సర్పంచ్ సీహెచ్. సుదర్శన్ యాదవ్ ప్రారంభించారు, ?ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు,రాబోయే రోజుల్లో రైతులకు, వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు.



## గ్రామ ప్రజల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయం..

### జక్కంపూడి వర్ధంతి సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

### హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి..



తల్లాడ, జులై 26 (ప్రజా కలం న్యూస్):

ఖమ్మం జిల్లాలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి ఈ ప్రాంత ప్రజల నుండి ఎంత మంచి పేరు తెచ్చుకున్నారో .. అంతకంటే మిన్నగా కుమారులు కిషోర్, రాము, మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఆదివారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి రెండవ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి తుమ్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరంతో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తాను సత్తుపల్లి మండలానికి ఎంత ప్రాముఖ్యత ఇచ్చానో.. కృష్ణమూర్తి ఉండటం వల్ల తల్లాడ మండలానికి కూడా అంత ప్రాముఖ్యత కల్పించానని గుర్తు చేశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉండటం వల్ల వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి ఆమె కూడా వైద్యం అందించారు. వీరితోపాటు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి, కాంగ్రెస్ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వం రావు, మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, గోవింద్ శ్రీనివాసరావు, సర్పంచులు స్వప్న, దీవెల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రామారావు, సామినేని రామ అప్పారావు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం వరం..

### మంత్రి తుమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు..

### వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి..

తల్లాడ, జులై 26 (ప్రజా కలం న్యూస్):

సాగర్ జలాలు సీతారాం ప్రాజెక్టు ద్వారా తీసుకొచ్చి ఈ ప్రాంత పంటలకు సస్యశ్యామల కల్పించిన అపర భగీరథుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి రెండవ వర్ధంతి సభలో ఆయన హాజరై మాట్లాడారు. సీతారాం ప్రాజెక్ట్ సాగర్ నీరు తల్లాడ మండలానికి రావడం ఈ ప్రాంత రైతులకు వరం లాంటిదని ఆయన అన్నారు. 40 ఏళ్ల నుండి తల్లాడ మండలానికి మంత్రికి అనుబంధం ఉందని, ప్రతిసారి రైతులు, పంటల గురించే తనతో మాట్లాడేవారని గుర్తు చేశారు. సాగర్ నీరు వస్తున్న క్రమంలో మా మిత్రుడు జక్కంపూడి కృష్ణమూర్తి లేకపోవడం తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. సాగర్ జలాలు అందించిన మంత్రి తుమ్మలకు వీరారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రఘుపతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

తల్లాడ, జులై 26 (ప్రజా కలం న్యూస్): రఘుపతి రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భరోసా ఇచ్చారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, దుండేటి వీరారెడ్డి, ఏమి రెడ్డి కృష్ణారెడ్డి, ముత్తారెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, సరికొండ అప్పలరాజు,తుమ్మలపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

### : లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు భద్రు నాయక్.

ఖమ్మం జులై 26(ప్రజా కలం న్యూస్ )

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయడం విద్యార్థుల విరోచీత పోరాట ఫలితమనిహౌఇది విద్యార్థుల విజయమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుహౌబానోతు భద్రు నాయక్ ఆదివారం ఒక



ప్రకటనలో పేర్కొన్నారు . పదే పదే నీట్ పరీక్షలు లీక్ కావడం , ఆ తప్పులను సరి దిద్దుకోక పోవడం , ప్రశ్నించిన వారిపై పలు రకాల నిందలు వేయడం కేంద్రంలో అధికారం చేలాయిస్తున్నా బీజేపి నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు . ఇక నుండి ఇలాంటి ఆటలు సాగవని విద్యార్థుల విరోచిత పోరాటం ఒక గుణ పాఠం చెప్పిందని తెలిపారు . పొరుగు దేశాలు నేపాల్ , బంగ్లాదేశ్ లలో కూడా ఇదే విధంగా విద్యార్థులు పోరాడి సాధించిన విజయాల నుండి మన దేశం లో ఇప్పుడు ఈ విజయం చూసి పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించే పునర్ ఆలోచన చేయాల్సిన అవశ్యకతను కలుగచేయడం శుభపరిణామం గా పేర్కొన్నారు . సీ ఏ ఏ , ఎన్నార్సీ , రైతుల ఉద్యమం వంటి పలు ఉద్యామాలు , ఇప్పుడు ఈ పోరాటం. భవిష్యత్ ఉద్యామాలు , పోరాటలకు కొత్త దారి చూపించిందన్నారు . ఉద్యమ కారులు దీనినుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు .

## మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం జూలై 27 11 వ వర్ధంతి సందర్భంగా.



పాలేరు జులై 26(ప్రజా కలం న్యూస్ )

భారతదేశాన్ని ప్రపంచ రక్షణ రంగంలో స్వావలంబన వైపు నడిపించిన మహాశాస్త్రవేత్తగా కలాం చరిత్రలో నిలిచిపోయారు. దేశీయ క్షిపణి సాంకేతికతకు ఆయన అందించిన నాయకత్వం ప్రొఫెసర్ ఏపీజే అబ్దుల్ కలాంకు 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అనే గౌరవ బిరుదు లభించింది. భారత సమీకృత మార్గదర్శక క్షిపణి అభివృద్ధి కార్యక్రమానికి సారథ్యం వహించి పృథ్వీ, అగ్ని, ఆకాశ్, త్రిశూల్, నాగ్ వంటి స్వదేశీ క్షిపణుల అభివృద్ధికి మార్గనిర్దేశం చేశారు. ఈ విజయాలు భారత రక్షణ సామర్థ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో పనిచేసిన రోజుల్లో దేశ తొలి స్వదేశీ ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్వీ-3 అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. 1980లో రోహిణి ఉపగ్రహాన్ని విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టడం భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థలో శాస్త్రవేత్తగా, సలహాదారుగా పనిచేస్తూ భారత రక్షణరంగ సాంకేతిక స్వావలంబనను అందించారు. 1998లో జరిగిన పోఖ్రాన్-II అణు పరీక్షల విజయవంతమైన నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ విజయంతో భారతదేశం ప్రపంచానికి తన వ్యూహాత్మక శక్తిని చాటిచెప్పింది. శాస్త్రవేత్తగా ఆయన కృషి భారత భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, యువతలో విజ్ఞానశాస్త్రంపై అపార ఆసక్తిని కలిగించింది. 1998లో కలాం-రాజు స్టెంట్, కలాం-రాజు టాబ్లెట్ వంటి తక్కువ ఖర్చుతో కూడిన వైద్య పరికరాల అభివృద్ధికి తోడ్పడ్డారు. ఇండియా 2020, వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇగ్నైటెడ్ మైండ్స్, మిషన్ ఇండియా, ట్రాన్సెండెన్స్ వంటి పుస్తకాల ద్వారా యువతకు స్ఫూర్తినిచ్చారు. ఆయన ప్రసిద్ధ సందేశం: 'కలలు కనండి... ఆ కలలే ఆలోచనలుగా మారి, ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.' రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పటికీ ప్రతి పర్యటనలో విద్యార్థులతో సమావేశమవడాన్ని తప్పనిసరిగా భావించేవారు. 'యువతే భారత భవిష్యత్తు' అనే నమ్మకంతో జీవితాంతం విద్యార్థులను ప్రేరేపించారు. ప్రజల రాష్ట్రపతి గా చిరస్థాయిగా గుర్తింపు పొందారు. 2015 జూలై 27న, మేఘాలయలోని షిల్లాంగ్ వేదికపై విద్యార్థులకు 'నివసించదగిన భూమి' గురించి ఉపన్యాసం చేస్తూనే ఆయన కుప్పకూలిపోయారు. బోధిస్తూ జీవితాన్ని ముగించిన అరుదైన ఉపాధ్యాయుడిగా చరిత్రలో నిలిచిపోయారు. భౌతికంగా దూరమైనా, ప్రతి భారతీయ యువకుడి కలలో, ప్రతి శాస్త్రవేత్త సంకల్పంలో, ప్రతి విద్యార్థి ఆశయంలో కలాం చిరంజీవిగానే ఉంటారు. భారతదేశానికి క్షిపణి శక్తినిచ్చిన 'మిసైల్ మ్యాన్', యువతకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసిన 'పీపుల్స్ ప్రెసిడెంట్', భావితరాలకు నిత్యస్ఫూర్తిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం శాశ్వతంగా నిలిచిపోతారు.

బొడ్డు బాబురావు ఉత్తమ సామజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత.

## దళిత ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు మానాలి

### కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

### : డా. కొరిపల్లి శ్రీనివాస్.

ఖమ్మం జులై 26( ప్రజా కలం న్యూస్ )

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) రాష్ట్ర అధ్యక్షుడు, దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత ఎన్నుకోబడిన దళిత ఎమ్మెల్యేల పట్ల అవమానకరంగా మాట్లాడటం తగదన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన దళిత ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శిం చారు. మీడియా సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గురించి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్న ఆయన, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే



బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణలోని మాదిగ సమాజం ఏకమై దళిత ఎమ్మెల్యేల గౌరవాన్ని కాపాడేందుకు ఉద్యమిస్తుందని హెచ్చరించారు. అలాగే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి నటరాజన్‌ను జోక్యం చేసుకుని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దళిత ఎమ్మెల్యేలపై పెత్తనం చేసే ధోరణిని అరికట్టి, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో స్వేచ్ఛగా ప్రజాసేవ చేసేలా పార్టీ క్రమశిక్షణను అమలు చేయాలని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కోరారు. అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తాడిచర్ల లో సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

### సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో పంపిణీ...

మల్హర్, జూలై 26 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పంచాయతీలో ఆదివారం ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పిఎంకెఎస్వై) పథకం కింద రైతులకు భారీ సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే 75 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు ఛార్జింగ్ పంపులు, తైవాన్ పంపులు, టార్పాలిన్ పరదాలు , వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, వాటర్ షెడ్ టెక్నికల్ అసిస్టెంట్ శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చులు తగ్గించి, ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసుకునేందుకు ఈ సబ్సిడీ పరికరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి సద్వినియోగ



అవకాశాలను రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అల్లిబాబుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..

తల్లాడ జులై 26( ప్రజా కలం న్యూస్ ):

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ బేగ్ అల్లిబాబుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నివాళులర్పించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన సతీమణిని ఓదార్చి, కుమారుడు బేగ్ నాగులు మీరాను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, సామినేని రామ అప్పారావు, జానీమియా, జక్కంపూడి రమేష్, తదితరులు ఉన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఆర్ టి యు.

ఖమ్మం జులై 26(ప్రజా కలం న్యూస్ )

మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి గురుకుల పాఠశాల అధ్యాపకుల ఉపాధ్యాయుల గెస్ట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . జిల్లా పిఆర్టియు భవన్లో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి




గురుకుల ఉపాధ్యాయుల అధ్యాపకుల సదస్సు స్థానిక పీఆర్టీ భవన్లో నిర్వహించబడింది . ముఖ్యంగా జీరో వన్ జీరో ద్వారా ఉపాధ్యాయులకు వేతనాలు ఇప్పించాలని , గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు వెంటనే అందజేయాలని హాలిడే డ్యూటీ చేసిన వారికి సిసిఎల్ మంజూరు చేయాలని అతిథి బోధకులకు 12 నెలల వేతనం చెల్లించాలని తీర్మానం చేశారూ . అనంతరం పి ఆర్ టి యు అనుబంధ బీసీ గురుకుల కమిటీని నియమించారు . కమిటీ కన్వీనర్ గా ఆర్ రాము , ప్రిన్సిపాల్ ఎంజిబిటి రఘునాధపాలెం బాయ్స్ కో కన్వీనర్ గా బి లక్ష్మీనారాయణ , ఎం జి బి టి వైరా మరో కో కన్వీనర్ గా బీ మహేష్ , రఘునాధ పాలెం మహిళా ప్రతినిధిగా రాణి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు , పిఆర్టియు మాజీ అధ్యక్షులు మోత్కూరు మధు , వై వి , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి రత్నకుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు పి చంద్రశేఖర్ , ఎల్ సతీష్ , సోమల పత్రిక ఉపసంపాదకులు రమణ , రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాయల్ నరసరావు , రఘునాధపాలెం మండల అధ్యక్షుడు గుర్రం కేశవరావు , అర్బన్ మండల అధ్యక్షుడు రవి కిరణ్ , మధిర మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి , జిల్లా నాయకులు రవికుమార్ , ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు 200 మంది గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి -సిఐటియు డిమాండ్

ప్రజా కలం జులై 26 (గద్వాల ప్రతినిధి)

గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం రాజోలి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు అదనపు పని భారాన్ని మోపి మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా, సక్రమంగా వేతనాలు చెల్లించకుండా మల్టీపర్పస్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ క్యాజువల్ వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెండవ పి ఆర్ సి ని ప్రకటించిన కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని పిఆర్సి లో నిర్ణయించిన వేతనాలను మున్సిపల్ కార్మికులకు యథాతథంగా కేటగిరీల వారికి అమలు చేయాలని 60 సంవత్సరాలు పైబడిన అనారోగ్యం పాలైన ప్రమాదం జరిగి మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో రాజోలి గ్రామ పంచాయతీ కార్మికులకు పంచాయతీ తీర్మానం చేసి 2200 వేతనాన్ని పెంచినప్పటికీ వాటిని గ్రామపంచాయతీ కార్మికుల ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజోలి మండల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు డి. లక్ష్మణ్, మండల అధ్యక్షుడు తిక్కన్న, కార్మికులు సౌల్ రాజ్, మెహబూబ్ పాషా కృష్ణ నరసన్న రవి నరసన్న రాజు తదితరులు పాల్గొన్నారు.





# మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

### -ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్రస్థాయి సభ్యుల సమావేశంలో పిలుపు

హైదరాబాద్ జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి)

మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితులకు న్యాయం అందించేలా కృషి చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అభిలాష్ బోలుగూరి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని లక్డికాపూల్ వాసవి సేవా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సంస్థ బలోపేతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు కార్యాచరణ ప్రణాళికపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి జిల్లాకు రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను నియమించి, అనంతరం నియోజకవర్గాలు, మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మానవ హక్కులు అంటే కేవలం చట్టాల్లోని నిబంధనలు మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా, భయరహితంగా జీవించే హక్కేనని అభిలాష్ బోలుగూరి పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగ భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే సంస్థ లక్ష్యమన్నారు.

రాష్ట్రంలో అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, మహిళలపై దాడులు, కార్మికుల హక్కుల ఉల్లంఘన వంటి సమస్యలపై సంస్థ చురుకుగా స్పందిస్తుందని తెలిపారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి సంస్థ సేవలను విస్తరించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేయడానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే ప్రతి నెల జిల్లా ఇన్‌చార్జ్‌లు, బోర్డు సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.




సమావేశంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ ఎవుసం గంగాధర్, రాష్ట్ర కన్వీనర్ ఎం.డి. నజీర్ అహ్మద్, స్టేట్ అబ్జర్వర్ ఎన్. వాసుదేవ్ సింగ్, పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ మహ్మద్ అమీర్ అలీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ లాకావత్ కిరణ్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ కారంగుల సురేష్ బాబు, నేషనల్ బోర్డ్ మెంబర్ శ్రీనివాసరావు, పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ తోట అరవింద్, కోలా రామకృష్ణ, చిలువేరి మురళీకృష్ణ, మధుకర్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# జూరాల ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద ప్రవాహం

### సోమశిల లో పర్యాటకుల నిలిపివేత సంగమేశ్వర దర్శనం



(గద్వాల ప్రతినిధి) ప్రజా కలం జులై 26

ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల మహారాష్ట్ర నుంచి నారాయణపూర్ ఆల్మట్టి డ్యాం పూర్తిగా నిండిపోవడంతో దిగువకు వదులుతున్న మీరు ప్రవాహం వల్ల జోగులాంబ గద్వాల జిల్లా సమీపంలోని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతుంది. రెండు రోజుల్లో జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు కనిపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూరాలకు ప్రస్తుతం 32 27 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు కాగా ప్రస్తుతం 316. 09 మీటర్లు ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుతం 5.318 టిఎంసిలు నీరు ఉన్నట్లు తెలిపారు. ఈ వరద ప్రవాహం వల్ల ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ సమీపంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం సోమశిల సంగమేశ్వర బోటింగ్ సేవలు నిలిపి వేసినట్లు అధికారులు తెలిపారు. వరద ప్రవాహం వల్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వరద జలాలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా పర్యాటకులు ఎవరు సంగమేశ్వర దర్శనం కోసం రావద్దని తెలిపారు. ఈ విషయం పర్యాటకులు గమనించాలని పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ తెలిపారు.





## ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో సాయి సత్య వ్రతం.

ఖమ్మం జులై 26(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని ఆదివారం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీ సాయినాధునికి గోధుమలతో అభిషేకం , శ్రీ సాయి సత్య వ్రతం నిర్వహించారు . భక్తిశ్రద్ధలతో సుమారుగా 200 మంది జంటలు శ్రీ సాయి సత్య వ్రతం లో కూర్చున్నారు . జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి శ్రీ వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి . ఈ కార్యక్రమానికి భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి , రాజ్యలక్ష్మి అతిథులుగా వచ్చారు . ఈ కార్యక్రమం మొత్తం మందిర చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి . మందిర



ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు , అర్వపల్లి నిరంజన్ , పివిడి ప్రసాద్ , కురు వేళ్ళ జగన్ మోహన్ రావు , వేల్పురి సత్యనారాయణ , డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , సిమెంట్ మురళి, ఖమ్మం పుర ప్రముఖులు డాక్టర్స్ పాల్గొన్నారు .



## వడ్లకొండ దీక్షిత భౌతిక కాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం, జూలై 26 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్ చారి కుమార్తె డాక్టర్ వడ్లకొండ దీక్షిత అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రగాఢ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వడ్లకొండ దీక్షిత భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుఃఖసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, దివంగత డాక్టర్ వడ్లకొండ దీక్షిత ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రార్థించారు. వీరితోపాటుగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, పలువురు ప్రముఖులు భౌతిక కాయానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు

## కూసుమంచి ప్రజల కంటి వెలుగుకు ఉచిత వైద్య శిబిరం

### సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్ ప్రారంభం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.

పాలేరు , జూలై 26( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ఆదివారం గ్రామ పంచాయతీ



కార్యాలయంలో 8వ వార్డు సభ్యుడు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వారి ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కొండా కృష్ణవేణి మహిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వైద్య సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న, అర్వపల్లి ఉపేందర్, గోపే వరలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి, తంగెళ్ల చంద్రయ్య, రాజారావు, మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది శరత్‌తో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## దండోరా ఉద్యమ నాయకుడు సగుర్తి కోటేశ్వరరావుకు ఘన నివాళి,కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్.

ఖమ్మం జూలై 26 (ప్రజా కలం న్యూస్ )

ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో దండోరా ఉద్యమ నాయకుడు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి సగుర్తి కోటేశ్వరరావు దశదినకర్మల సందర్భంగా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షుడు, దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కోటేశ్వరరావు ఆశయాలను కొనసాగించే బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కోటేశ్వరరావు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, కోటేశ్వరరావు కుమారులు సగుర్తి సురేందర్, రాజేందర్, వంశీ, వినోద్, ప్రమోద్, కుటుంబ సభ్యులు, అలాగే టీఎంహెచ్డీ నాయకులు కొండపల్లి మధు, కొమ్ము రామారావు, పగిడిపల్లి కాటయ్య, ప్రభాకర్, రఘుపతి, రమేష్, వెంకన్న, ముక్కాలం ప్రసాద్, రవి మోహన్‌రావు, లచ్చయ్య తదితరులు పాల్గొని కోటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు.



## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం
## నూతన చైర్మన్ నల్ల చిన్న మల్లయ్య నియామకం

భుదాన్ పోచంపల్లి జులై 26 (ప్రజా కలం )

శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన అధ్యక్షులుగా నల్ల చిన్న మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భుదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ ఇందిరా నగర్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఉదయం మాజీ చైర్మన్లు, కాలనీ పెద్దల సమక్షంలో



నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గురు దానయ్య, ప్రధాన కార్యదర్శి బిక్షపతి, డైరెక్టర్లు పోతగల నరహరి, పోతగల రాజు, కరగల్ల రాములు, కుక్క బాలరాజ్, నల్ల శ్రీను, పెద్దల బాలయ్య, చెరుకు వెంకటేశం, కొమ్ము ఉషయ్య, ఎడ్ల లింగస్వామి, ఓరుగంటి రాకేష్, మూటపురం రవి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, మాజీ చైర్మన్ లు పేదల నరసింహ, కుక్క మారయ్య, పేదల యాదయ్య, పోతగల బాలరాజ్, కరగల్ల కుమార్, చెరుకు నరసింహ, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పేదల చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ ఇంచార్జ్ నల్ల నాగేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పేదల సుధాకర్, మాజీ అధ్యక్షులు పోతగల లింగస్వామి, ఎర్ర శంకర్, పోతగల శ్రీనివాస్, పొతగల నరసింహ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరితకు ఘన సన్మానం
### సీనియర్ సివిల్ జడ్జిగా ప్రమోషన్

ధర్మారం, జూలై 26 (ప్రజా కలం):

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పరిధిలోని నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి



మట్ట సరిత సీనియర్ సివిల్ జడ్జిగా ప్రమోషన్ పొందిన సందర్భంగా, స్థానిక అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆమెను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొట్ల లక్ష్మీనరసయ్యలు జడ్జి సరిత గారికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవ్యవస్థలో ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి నూనె సత్యనారాయణ, సభ్యులు భీమవరం సంపత్, పురాణం సందీప్, రజిత, బల్ల సరిత, ఆఖరి రాజేశం, కోర్టు సిబ్బంది మరియు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని బొడ్రాయికి జలాభిషేకం

వలిగొండ జూలై 26 ప్రజాకలం:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో వర్షాలు కురవాలని,ఆదివారం గ్రామ మహిళలు నీటి బిందెలతో బొడ్రాయికి జలాభిషేకం



చేశారు.ముందుగా బతుకమ్మలు పేర్చి వరుణదేవునిపై పాటలు పాడారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ, గత కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో,గ్రామాలలో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతులు విత్తనాలు వేసి,నార్లు పోసినప్పటికీ,ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో రైతులు నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు.దీనికోసం గ్రామస్తులతో కలిసి సాంప్రదాయబద్ధంగా భగవంతుని ప్రార్థిస్తూ, గ్రామంలోని బొడ్రాయికి నీరు పోసి,ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం పచ్చదనంతో ఉండి చెరువులు,కుంటలు, నిండాలని,పంటలు బాగా పండాలని,రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని,కోరుతూ పూజలను చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దేశబోయిన బాలస్వామి యాదవ్,వార్డు సభ్యురాలు నల్ల మల్లమ్మ,భవాని శంకర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చెవ్వ బిక్షపతి,జువ్వగాని సుమన్,మార్క సత్యనారాయణ,పంతంగి కిష్టయ్య,నడికుడి బిక్షపతి,సిరికొండ బిక్షపతి, బోదాసు బాలరాజు,పంతంగీ వెంకటేష్,పాశం రాజు,పంతంగి శ్రీను,మార్క వెంకటేష్, కాటెపల్లి పోషయ్య,గ్రామ మహిళలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేతోనే హక్కుల సాధన

### -వలస వెళ్లిన వారి పేర్లూ సెన్సస్‌లో నమోదు చేయాలి
### -ఎల్లాపు సంఘం హైపర్ కమిటీ చైర్మన్ తూం భీంసేన్ రావు

హనుమకొండ, జూలై 26:(ప్రజా కలం ప్రతినిధి)

సమాజ అభ్యున్నతికి,మన హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి.కష్టకాలంలోనూ మన మంతా ఒకేతాటిపై నిలబడి సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని రాష్ట్ర ఎల్లాపు సంఘం హైపర్ కమిటీ చైర్మన్ తూం భీంసేన్ రావు పిలుపునిచ్చారు.ఆదివారం హనుమకొండ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన ఎల్లాపు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సంఘం హైపర్ కమిటీ చైర్మన్ తూం భీంసేన్ రావు మాట్లాడుతూ కులగణన సర్వే పూర్తయిన వెంటనే సమగ్ర వివరాలను రెవెన్యూ అధికారులకు అందజేస్తామని, కలెక్టర్ల సిఫారసుతో ప్రతి ఎమ్మార్వో కార్యాలయం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుల ధృవీకరణ పత్రాలు సులభంగా అందేలా ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ప్రస్తుతం గ్రామాల్లో అందుబాటులో లేకపోయినా,ఉపాధి,ఉద్యోగ,వ్యాపారాల నిమిత్తం ముంబై,ఢిల్లీ లేదా అమెరికా వంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లిన కుటుంబ సభ్యుల పేర్లను కూడా సెన్సస్‌లో విధిగా నమోదు చేయాలని సూచించారు.దీనివల్ల భవిష్యత్తులో వారికి సర్టిఫికేట్లు పొందే



సమయంలో ఎలాంటి న్యాయపరమైన లేదా అధికారిక ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు.ఇక సర్వే ప్రక్రియ ముగిసిన తర్వాత,ప్రతి గ్రామం యూనిట్‌గా సభ్యులే స్వయంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని,ఎవరూ ఎలాంటి అపోహలకు,గందరగోళానికి గురికావద్దని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా తన విద్యార్థి దశలో వరంగల్ సెంట్రల్ జైలుతో ఉన్న జ్ఞాపకాలను,ఉమ్మడి జిల్లాతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

**అందరి ఐక్యతతోనే సంఘం బలోపేతం**
**-రాష్ట్ర ఎల్లాపు సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు**

కులంలో ఐక్యత పెరగాలని,ప్రతి ఒక్కరూ తమ కుల గుర్తింపుపై గర్వపడాలని రాష్ట్ర ఎల్లాపు సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు.కుల గణనను విజయవంతం చేసి,మన హక్కులను కాపాడుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ఆదివారం హనుమకొండ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన ఎల్లాపు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ఎల్లాపు సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం అల్లిబాద గ్రామంలో పర్యటించి స్థానిక కుల సభ్యులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా ఎల్లాపు సంఘం ప్రముఖ కాంట్రాక్టర్ రత్నాకర్ రావు,రాష్ట్ర ఎల్లాపు సంఘం హైపర్ కమిటీ చైర్మన్ తూం భీంసేన్ రావుని కలిసి తమ సమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు.పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఎల్లాపు కుల బంధువులు ఎంతమంది ఉన్నారనే సరైన సమాచారం ప్రస్తుతం మన దగ్గర లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ముందుగా ప్రతి ఒక్కరూ ఎల్లాపు లుగా గర్వంగా భావించాలని,ఆర్థికంగా ఏ వర్గీకరణకు చెందిన వారమైనా ఎలాంటి సంకోచానికి, మొహమాటానికి గురికావద్దని స్పష్టం చేశారు.కులంలో ఐక్యత పెరగాలని,ఇతర కులాలవారితో అనవసర సంబంధాలు పెట్టుకోవడం మానుకుని మన కులాన్ని మనం కాపాడుకోవాలని హితవు పలికారు.గ్రామాల్లో రెండేసిసార్లు పేర్లు నమోదు కాకుండా పకడ్బందీగా వివరాలు సేకరించి ప్రతి ఒక్కరూ కుల గణనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కమల్ మనోహర్ రావు,రత్నాగర్ రావు లకు రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మునుముందు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎల్లాపు సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శులు మల్క రాంమోహన్ రావు,సాయిని నర్సింగారావు,ఆకిరెడ్డి వెంకటేశ్వర్ రావు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సల్వాజి వెంకటేశ్వర్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పుప్పాల విక్రమసింహారావు తోపాటు రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు,ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్లాపు కుల బంధువులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహం ఎర్ర సత్యం



### -బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక
### - ఒక ప్రజానాయకుడి జీవనగాథ

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 26:

చరిత్రలో కొందరు నాయకులు పదవుల వల్ల గుర్తింపు పొందుతారు. మరికొందరు ప్రజల ప్రేమ వల్ల చిరస్థాయిగా నిలుస్తారు. కానీ చాలా అరుదుగా కొందరు మాత్రమే ప్రజల ఆశగా, ఆత్మగౌరవానికి ప్రతీకగా, పోరాటానికి చిహ్నంగా మారతారు. పాలమూరు నేలపై అలాంటి అరుదైన ప్రజానాయకుడిగా నిలిచిన పేరు ఎర్ర సత్యం ముదిరాజ్.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చరిత్రను తిరగేస్తే కరువు, వలసలు, పేదరికం, సామాజిక అసమానతలు ప్రతి పుటలో కనిపిస్తాయి. ఈ నేలపై రైతు చెమట చిందించాడు, కూలీ ఆకలితో వలసబాట పట్టాడు, వెనుకబడిన వర్గాలు అవకాశాల కోసం దశాబ్దాల తరబడి పోరాడాయి. అలాంటి కాలంలోనే పేదవాడి బాధను తన బాధగా భావించిన ఒక యువకుడు ప్రజల మధ్య నుంచి నాయకుడిగా ఎదిగాడు. అతడే ఎర్ర సత్యం.

1957 జూలై 25న నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో కమలమ్మ, వేణుగోపాల్ ముదిరాజ్ దంపతులకు జన్మించిన మరారి సత్యనారాయణ ముదిరాజ్, తరువాత కాలంలో ప్రజల నోట "ఎర్ర సత్యం అన్న"గా మారిపోయారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తండ్రి నుంచి నిజాయితీ, క్రమశిక్షణ, విద్య విలువలను నేర్చుకున్నారు. తల్లి నుంచి మానవత్వం, కరుణ, పంచుకునే మనస్తత్వాన్ని పొందారు.

వారి కుటుంబం సంపన్నం కాకపోయినా విలువల్లో సంపన్నం. అదే విలువలు ఆయన జీవితమంతా కనిపించాయి.

పెద్ద చింతకుంటలో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆయన, చాటికోటలో తదుపరి చదువులు కొనసాగించి, మహబూబ్‌నగర్‌లో పదో తరగతి పూర్తి చేశారు. అనంతరం ఇంటర్మీడియట్, బీఎస్సీ చదివారు. చదువుతో పాటు వ్యవసాయ పనుల్లో పాల్గొనడం వల్ల రైతు జీవితం ఆయనకు పుస్తకాల కన్నా ఎక్కువ పాఠాలు నేర్పింది. పొలంలో రైతు చెమట, కూలీ ఆకలి, ప్రకృతి అనిశ్చితి---ఇవన్నీ ఆయనలో సామాజిక బాధ్యతను పెంచాయి. వ్యాయామం, కుస్తీలపై ఆయనకు ఉన్న ఆసక్తి కేవలం శారీరక బలం కోసం కాదు. "బలం బలహీనుడిని రక్షించడానికి ఉపయోగపడాలి" అనే భావనను ఆయన జీవితాంతం ఆచరించారు.

యువకుడిగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ పట్టణంలో యువతులను వేధిస్తున్న కొందరిని తన మిత్రులతో కలిసి ధైర్యంగా అడ్డుకున్న సంఘటన ఆయన జీవితానికి మలుపు తీసుకొచ్చింది. ఆ రోజు నుంచి ఆయన తన వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి, సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడమే తన జీవన ధ్యేయంగా నిర్ణయించుకున్నారు. అనేక మంది జీవితంలో కుటుంబం మొదటి బాధ్యత అవుతుం ది. కానీ ఎర్ర సత్యం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయాలని సంకల్పించి వివాహం చేసుకోలేదు. ఆయనకు కుటుంబం అంటే తనను ఆశ్రయించిన ప్రతి పేదవాడే.

క్రమంగా మహబూబ్‌నగర్ పట్టణంలో ఒక మాట వినిపించడం ప్రారంభమైంది--- "సమస్య ఉంటే సత్యం అన్న దగ్గరకు వెళ్లండి."

ఈ మాట యాదృచ్ఛికంగా పుట్టలేదు. భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మహిళలపై అన్యాయాలు, పేదల సమస్యలు---ఏ అంశమైనా ఆయన న్యాయబద్ధంగా పరిష్కరించడానికి కృషి చేసేవారు. ఆయన వద్దకు వచ్చిన వారిని కులం, మతం, రాజకీయ అనుబంధం ఆధారంగా చూడలేదు; సమస్య ఆధారంగా చూశారు. ఈ న్యాయబద్ధతే ఆయనకు అపారమైన ప్రజాదరణ తెచ్చిపెట్టింది.ఆ కాలంలో పాలమూరు ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పరిమితంగానే ఉండేది. అలాంటి పరిస్థితుల్లో ఎర్ర సత్యం వారికి కేవలం ఓ నాయకుడు కాదు; "మనవాడు" అనే భావనను కలిగించారు. గ్రామ సభల్లో ఆయన మాట్లాడితే ప్రజలు శ్రద్ధగా వినేవారు. రైతు కష్టాన్ని రైతు భాషలో, కూలీ బాధను కూలీ మనసుతో, యువత ఆశలను యువత ఉత్సాహంతో చెప్పగలిగిన నాయకుడు ఆయన.

ఇలా ప్రజల మధ్య ఎదిగిన నాయకత్వమే తరువాత రాజకీయాల్లో ఆయనకు బలమైన పునాది అయింది.ప్రజా ఉద్యమాలు -- తెలుగుదేశం పార్టీలో ఎదుగుదల -- జడ్చర్లలో చారిత్రక విజయం

ప్రజల విశ్వాసం ఒక రోజులో ఏర్పడదు. ఎన్నో సంవత్సరాల సేవ, నిస్వార్థ పోరాటం, న్యాయం కోసం నిలబడే ధైర్యం కలిసి ఒక నాయకుడిని ప్రజల హృదయాల్లో నిలబెడతాయి. ఎర్ర సత్యం ముదిరాజ్ ఎదుగుదల కూడా అలాంటి ప్రజా విశ్వాసానికి ప్రతిఫలం.

మహబూబ్‌నగర్ పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లోనూ ఆయన పేరు క్రమంగా ఒక వ్యక్తి పేరుగా కాకుండా, న్యాయం కోసం ఆశ్రయించే చిరునామాగా మారింది. పేద రైతు తన సమస్యతో వచ్చినా, కూలీ తన బాధతో వచ్చినా, మహిళ తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పినా---వారిని ఓపికగా విని, సాధ్యమైన పరిష్కారం చూపేందుకు ఆయన కృషి చేసేవారు.

ఆ కాలంలో అనేక గ్రామాల్లో చిన్న చిన్న వివాదాలు సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా ఉండేవి. ఎర్ర సత్యం మాత్రం ఇరువర్గాల మాటలు విని రాజీ కుదిరేలా ప్రయత్నించేవారు. ఆయనకు న్యాయం అంటే కేవలం చట్టపరమైన తీర్పు కాదు; సమాజంలో శాంతి నెలకొనే పరిష్కారం. ఈ సేవా తత్వం వల్లే ప్రజలు ఆయనను "సత్యం అన్న" అని ఆప్...

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# ప్రశ్నార్థకంగా మారిన ప్రజారోగ్యం

## ఆహార కల్తీపై గళమెత్తిన క్యాట్కో

## అమలుకు నోచుకోని వన్ నేషన్ వన్ ఫుడ్ యాక్ట్

హైదరాబాద్, జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి)

దేశంలో కల్తీ మహమ్మారి వెల్లానికుపోయి, సామాన్య వినియోగదారుడి ప్రాణాలతో చెలగాటమాడుతోందని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CATCO) ఆందోళన వ్యక్తం చేసింది. అధిక లాభాల కోసం కొంతమంది వ్యాపారులు పాలు, ఇతర నిత్యావసర ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడుతుండగా, మరోవైపు పంటల్లో విచ్చలవిడిగా వాడుతున్న రసాయనిక ఎరువులు, పురుగు మందులు మానవాళి పై,జంతు జీవరాశుల పై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతున్నాయని పేర్కొంది. చివరికి తల్లిపాలు సైతం రసాయనాల అవశేషాలతో కల్తీమయం అవుతున్న దారుణ పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని, అభివృద్ధి చెందిన దేశాలు నిషేధించిన పురుగు మందులు, జెనెటికల్లీ మోడిఫైడ్ (GMO) ఉత్పత్తులు మనవద్ద విరివిగా చలామణిలోకి రావడం ఆందోళనకరమని తెలిపింది.

ప్రభుత్వాలు ఆహార భద్రతా ప్రమాణాలపై పూర్తిస్థాయి శ్రద్ధ చూపకపోవడం, ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయకపోవడం కల్తీదారులకు వరంగా మారుతోందని క్యాట్కో స్పష్టం చేసింది. నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేసే ప్రయోగశాలలు, తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల పర్యవేక్షణ కొరవడిందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ – వన్ ఫుడ్ యాక్ట్ ద్వారా ప్రతి లక్ష జనాభాకు ఒక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేసినప్పటికీ, ఆచరణలో తగినంత మంది అధికారులు లేక ఫిర్యాదులు ఉపేక్షించబడుతున్నాయని పేర్కొంది.



ఇటీవల తెలంగాణలో బాధ్యతలు నిర్వర్తించిన ఐఏఎస్ అధికారి కర్ణన్ ఆహార భద్రత పై తెచ్చిన మార్పులు అభినందనీయమని, అలాగే వినియోగదారుల రక్షణపై అవగాహనతో నగరంలో »H-Fastµ టీమ్‌లను రంగంలోకి దింపి కల్తీ దందాలను బట్టబయలు చేస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కృషి ప్రశంసనీయమని సమాఖ్య కొనియాడింది. పట్టణాల నుండి గ్రామీణ స్థాయి వరకు ఇలాంటి కఠినమైన చర్యలు చేపడితేనే కల్తీని అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు రాజకీయ నాయకులు, అధికారులు, వినియోగదారుల సంఘాలు ఉమ్మడిగా ముందుకు రావలసిన అవసరం ఉందని క్యాట్కో అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా పిలుపునిచ్చారు.

# నిరంకుశ కేంద్ర పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

## జెన్ జీ ఉద్యమానికి బాసటగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ జీ

## యువతకు భరోసాగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జులై 26,(ప్రజా కలం)

కేంద్రప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో కె ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ ఇంటి ముట్టడి, మెరుపు ధర్నాతో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా చేయక తప్పలేదన్నారు. ఏడాది క్రితం కేంద్ర వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమిస్తే మోడీ తలవంచక తప్పలేదన్నారు. ఇప్పుడు యువత జెన్ –జి పోరాటానికి దిగొచ్చిందన్నారు.కె ఎల్ ఆర్ కాక్రోచ్ జనతా పార్టీకి అభినందనలు తెలిపారు.నీట్ పేపర్ లీక్ పై ఉద్యమించి యువతను, జెన్ జీని ఏకం చేసి.. కేంద్రం మెడలు వంచారని కిచ్చెన్నగారు సీజెపి కి శుభాభినందనలు చెప్పారు. అత్యధిక శాతం ఉన్న యువత డిమాండ్లను ప్రధాని మోడీ అర్థం చేసుకుని పరీక్షల నిర్వాహణను సజావుగా జరిపించాలని కె ఎల్ ఆర్ కోరారు. శాంతియుత నిరసనలు చేపట్టిన విద్యార్థులపై పాశవికంగా ఢిల్లీ పోలీసులు వ్యవహరించారని మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు ఎత్తివేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. 21 ఏళ్లకు చట్టసభలకు అవకాశం సరైన నిర్ణయం అని జెన్ జీ ఉద్యమంతో సామాజిక సమస్యలపై ఉద్యమిస్తున్న నేటి తరం యువతకు చట్టసభల్లో అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం ప్రతీ ఒక్కరూ స్వాగతించాలని కిచ్చెన్న పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాలే కాదు... రాజకీయాల్లో రాణించేలా ప్రోత్సహించేందుకు 21ఏళ్లకే ఎంపీ ఎమ్మెల్యేలుగా పోటీ చేసేలా అసెంబ్లీ తీర్మానం చేసేందుకు



ప్రజాప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవటం హర్షనీయమన్నారు.

సామాజిక ఉద్యమాలు, దేశ సమైక్యత కోసం యువత చేస్తున్న పోరాటాలకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం, రాహుల్ గాంధీజీ ఎప్పుడూ మద్దతు ఇస్తారని కె ఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు నిదర్శనమే కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా అన్నారు.దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, కుల అసమానతల్లో మార్పు యువత కోరుకుంటుందని కిచ్చెన్న జోస్యం చెప్పారు. ఈ ఢిల్లీ విజయం భావి భారత యువతదేనని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# ఈ విజయం భారత దేశ యువత సాధించిన విజయం

## యువతకు సంఘీభావ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, జులై 26, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో గల బడంగ్ పేట్ డివిజన్ లో నీట్ పేపర్ లీక్ విషయంలో దేశం మొత్తంగా జరిగిన జేన్ జి ఉద్యమానికి దిగి వచ్చిన కేంద్ర సర్కార్ కేంద్ర మంత్రి రాజీనామా అలాగే డిమాండ్ లను అమలు చేస్తామని చెప్పడంతో గణేష్ మండపం సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన యువతకు సంఘీభావ విజయోత్సవ ర్యాలీ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ఈ విజయం భారత దేశ యువత సాధించిన విజయం అని, యువత తలుచుకుంటే ప్రభుత్వాలు కూలి పోవడం ఖాయమని అన్నారు. విద్యార్థులపై జరిగిన దాడిని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుడు అని కూడా చూడకుండా రాహుల్ గాంధీ గారిని అరెస్టు చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేశారని అన్నారు. ప్రభుత్వాలు, ప్రజలకు జవాబుదారీ గా ఉండాలని, బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేయాలని చూసిందని కానీ భారత దేశ యువత ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్లారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎక్కడ అన్యాయం జరిగిన యువత ఏకమై ప్రశ్నించాలని అన్నారు. ఈ సందర్భంగా యువతకి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం:నర్మదా మల్లికార్జున్

## సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో స్మారక స్థూపం వద్ద నివాళులు

కంటోన్మెంట్:జులై 26:ప్రజాకలం ప్రతినిధి

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లోని యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్, బీజేపీ మాజీ సైనికుల వింగ్ కన్వీనర్, మాజీ సైనిక అధికారి కల్నల్ వా. శ్రీనివాస్ రావు పాల్గొని అమరుల స్మారకానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ... 1999లో జమ్మూ–కాశ్మీర్‌లోని కార్గిల్ ప్రాంతంలో పాకిస్తాన్ చొరబాటుదారులను తరిమి కొట్టేందుకు భారత సైన్యం అపూర్వ ధైర్యసాహసాలతో ఆపరేషన్ విజయ్ నిర్వహించి జూలై 26న విజయకేతనం ఎగర వేసిందని గుర్తుచేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీర జవాన్ల త్యాగం వల్లే నేడు మనం ప్రశాంతంగా జీవించగలుగుతున్నామని స్పష్టం చేశారు. కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, బ్రిగెడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, రైఫిల్‌మ్యాన్ సంజయ్ కుమార్ వంటి వీరులతో పాటు, కంటోన్మెంట్ బోల్లారం నివాసి వీ. రాంచెందర్ 1999 జూలై 7న కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించి అమరుడయ్యారని, ఆయన త్యాగం కంటోన్మెంట్ ప్రజలకు ఎంతో



గర్వకారణమని అన్నారు. అమరులైన సైనికుల కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, యువత వారి ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి, ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బిఎల్ఓ లు ఖచ్చితమైన డేటాను సేకరించాలి

## - వివిధ డివిజన్ ఇంచార్జి లతో సర్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన

## - మహేశ్వరం నియోజకవర్గ పరిశీలకులు యెలిమేటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 26,(ప్రజా కలం)

రంగా రెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజికవర్గంలోని బాలాపూర్ డివిజన్ బడంగ్‌పేట్ డివిజన్ నాదర్‌గుల్ మీర్‌పేట్ జిల్లెల్గూడ ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ని డివిజన్ అధ్యాక్షులతో సర్ ఇంచార్జ్‌లతో విడి విడిగా సమావేశం నిర్వహించిన సర్ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గ పరిశీలకులు యెలిమేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్ట్ 3 వరకు ఈ వోట్ల సంగ్రామం– సర్ లో తప్పకుండ పని చెయ్యాలని మీరు తప్పకుండ మీ మీ బూతులలో ఇంటి పెద్ద ఫోన్ నంబర్, ట్రాన్స్‌ఫర్ అయిన ఓట్ల వివరాలు, చనిపోయిన వారి డేటాను కచ్చితంగా బిఎల్ఓ ల దగ్గర సేకరించాలని ఇప్పటి వరకు ఆన్‌లైన్ అయిన వివరాలను తెలుసుకోవాలి అందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. గోవర్ధన్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బంగారి అశోక్, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి మరియు ఇన్‌చార్జ్‌లు ప్రశాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, సాకలి యాదయ్య, గుల్షన్, చిక్కుల శివ ప్రసాద్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ ల ను జయప్రదం చేయాలి

## రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ గోడ పత్రిక విడుదల చేసిన

## ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు

కందుకూరు, జులై 26,(ప్రజా కలం)

కందుకూరు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డ మీద ఏఐటియుసి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడ పట్టణం, ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభను అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాలు గురించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలలో కార్మికుల కనీస వేతనాలు, పవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కార్మికులకు వైద్య సౌకర్యాల కోసం ఈఎస్ఐ హాస్పిటల్,కార్మికులకు ఉద్యోగ భద్రత, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, వలస కార్మికుల సమస్యలు, కార్మికులను పర్మినెంట్ గా గుర్తించాలని, అంగన్వాడి ఆశ వీవికే కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కై అదే విధంగా




మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు వారి సమస్యలను పరిష్కారం చేయాలని, ఈ మహాసభలలో అనేక తీర్మానాలు చేయడం జరుగుతోంది అని అన్నారు. కార్మిక వర్గం ఐక్యమత్యంగా వారి హక్కుల కోసం పోరాటానికి సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఈ మహాసభ ద్వారా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కావున ఈ మహాసభలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి ప్రవీణ్ నరసింహ కవిత శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత ముత్యాల నర్సింలుకు ఘన సన్మానం.

## - జాతీయ గౌతమ బుద్ధ అవార్డు అందుకున్న సామాజిక సేవకుడికి అభినందనలు.



దుబ్బాక ప్రజాకలం జూలై 26.

బీఎస్ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకుడు ముత్యాల నర్సింలు రజక ధమ్మచారి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక "గౌతమ బుద్ధ అవార్డు" అందుకోవడంతో ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం, జిల్లా అధ్యక్షుడు ఎనగందుల శంకర్ బోధి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు ఫూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పేందుకు ముత్యాల నర్సింలు ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. బౌద్ధ ధర్మ ప్రచారం, సామాజిక చైతన్యం, మూఢనమ్మకాల నిర్మూలన, యువతలో రాజ్యాంగ అవగాహన, బహుజన ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు ప్రశంసనీయ మని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో గౌతమ బుద్ధ అవార్డు అందుకోవడం సిద్దిపేట జిల్లాకు గర్వకారణమని, యువతకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ముత్యాల నర్సింలు మాట్లాడుతూ బుద్ధుడు, ఫూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో జీవితాంతం సామాజిక సేవ కొనసాగిస్తానని, విద్యా చైతన్యం, రాజ్యాంగ పరిరక్షణ, బౌద్ధ ధర్మ ప్రచారం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ గౌరవం తన ఒక్కరికే కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేస్తున్న ప్రతి సామాజిక కార్యకర్తకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీఎస్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ, బుద్ధ విహార్ మైత్రి సంఘం జిల్లా కమిటీ, డీపీఎస్ ధమ్మపద ఫిలోమత్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించగా, వివిధ బౌద్ధ సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, బహుజన ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోల్కొండ తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 26,(ప్రజా కలం)

'కళా సిండికేట్' ఆధ్వర్యంలో ఈరోజు గోల్కొండలోని బంజారా దర్వాజా వద్ద గల హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ఘనంగా జరిగిన 'బోనాల జాతర –



గోల్కొండ తొట్టెల ఊరేగింపు' కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గారు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ శ్రీ మక్తాల కృష్ణ గౌడ్ గారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ వైభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ ఘనమైన ఊరేగింపు ఉత్సవాల్లో రాఘవ్, రాహుల్, ఎల్.ఎన్.ఆర్ వరుణ్ తేజ్ తదితర నిర్వాహకులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## కందుకూరు మండలం లో సర్ ప్రక్రియ ను 100 శాతం విజయవంతం చేయాలి

### కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

మహేశ్వరం, జులై 26,(ప్రజా కలం)

కందుకూరు మండలం లో సర్ ప్రక్రియ ను 100 శాతం విజయవంతం చేయాలని కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. బూత్ కమిటీ అధ్యక్షుల మీటింగ్ ఇంచార్జి లతో కలిపి మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కందుకూరు ఇంచార్జి కాకి ఈశ్వర్ సీనియర్ నాయకులు సరికొండ జగన్ గారి తో కలిసి



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఓటు ఉండేలా శ్రద్ధ వహించాలని ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు వార్డులో సర్ కార్యక్రమం పై అవగాహన చేపట్టాలి. అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని లోకల్ నాన్ లోకల్ ఓటర్ లను త్వరగా గుర్తించాలి. నిర్దేశిత గడువు ముందే పూర్తి చేయడానికి బి ఎల్ ఏ ,బి ఎల్ ఓ లు కార్యాచరణ చేపట్టాలి అని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో బి ఎల్ ఓ లు సర్ ప్రక్రియ పూర్తి చేసే విదంగా మన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా అందరూ సర్ ప్రక్రియ లో పాల్గొనాలి.. వార్డులలో 90 శాతం కన్నా తక్కువ సర్ ప్రక్రియ అయిందని ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి లు అందుగుల సత్యనారాయణ, ఇంజపురం రామచంద్ర రెడ్డి అనేగోని పాండు గౌడ్, సరికొండ మల్లేష్ జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్, కందుకూరు రచులుర్ బాచుపల్లి, మురళి నగర్, దెబ్బడగూడ సర్పంచ్ లు సరికొండ పాండు తీర్గమళ్ళ కృష్ణ, కొంతం యుగంధర్ రెడ్డి, వంకాడవత్ భాస్కర్, మల్లేపల్లి బాలరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యుగంధర్ గౌడ్ దర్శన్ ఇంకా గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కమిటీ మెంబర్స్ మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిపీసీసీ అధ్యక్షులు బొమ్మకూరి మహేష్ గౌడ్, వేం నరేందర్ రెడ్డిని కలిసిన పీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి

### మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్

### కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోర్ర్పోలు రాణా ప్రతాప్ రెడ్డి

మహేశ్వరం, జులై 26,(ప్రజా కలం)

టిపీసీసీ అధ్యక్షులు బొమ్మకూరి మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భూ భారతి చైర్మన్ కోదండ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహా రెడ్డి. ను కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోర్ర్పోలు రాణా ప్రతాప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మకూరి మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భూ భారతి చైర్మన్ కోదండ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహా రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలవడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్, కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోర్ర్పోలు రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగుల ప్రభాకర్ రెడ్డి,జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్, వార్డు సభ్యులు వరికుప్పల బాబు, సర్పంచ్ విస్లావత్ శ్రీను నాయక్,సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి, వత్తుల్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో 51%, కృష్ణా డెల్టాలో 49% వర్షపాతం లోటు

### వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

విజయవాడ : కృష్ణా డెల్టా నీటి పరిస్థితిపై ఇరిగేషన్ ఈఎన్సీ కే. నరసింహ మూర్తి విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లో మీడియతో మాట్లాడారు. రాష్ట్రంలో 51%, కృష్ణా డెల్టాలో 49% వర్షపాతం లోటు నమోదయింది. ఎల్నినో ప్రభావంతో కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గాయి. ఎగువ ప్రాజెక్టుల్లో కుషన్ నీటి కారణంగా శ్రీశైలానికి ప్రవాహాలు తగ్గాయి. ప్రభుత్వం తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇచ్చింది. 2027 జూన్ వరకు తాగునీటి అవసరాల కోసం నీటి నిర్వహణ చేసామని అన్నారు.

పులిచింతల నీటిని కూడా తాగునీటి అవసరాల కోసం భద్రపరిచారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటి సరఫరా కొనసాగుతోంది. గోదావరిలో ప్రవాహాలు తగ్గడంతో పట్టిసీమ పంపింగ్పై ప్రభావం పడింది సీలేరు నీటి లభ్యత కూడా తగ్గింది. కృష్ణా డెల్టా సాగుకు అవసరమైన నీటి లభ్యత ప్రస్తుతం లేదు. పట్టిసీమలో అన్ని పంపులను ఒకేసారి నడపడం సాధ్యం కావడం లేదు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల 60 లక్షల మందికి తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు..

ఆర్ఎంసీ నుంచి అనధికారికంగా నీరు తీసుకోవద్దని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అనధికారిక పంపుల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్ఎంసీ పరిధిలో ప్రస్తుతం వరి సాగు చేయవద్దని సూచిస్తున్నాం. మధ్యలో నీరు లేక పంట నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాం. భవిష్యత్తులో నీటి లభ్యత పెరిగితే వ్యవసాయ శాఖతో కలిసి నిర్ణయం తీసుకుంటాం. తాగునీటి తర్వాతే ఆరుతడి పంటలకు నీటి కేటాయింపు జరుగుతుంది. కృష్ణా డెల్టా పరిధిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి. అసాధారణ పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని విజ్ఞతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# ప్రతి ఇల్లూ బడే కావాలి

### సీఎం చంద్రబాబు - పోలవరం గడ్డపై లక్షలాది మంది మధ్య 'మెగా పేరెంట్స్ 4.0

### విద్య, సంక్షేమంలో ఏపీ నంబర్-1గా నిలుపుతాం: సీఎం, చంద్రబాబు. మంత్రి లోకేష్

రంపచోడవరం : విద్యయే అభివృద్ధికి సోపానమని, ప్రతి పిల్లవాడిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం నియోజకవర్గం రంపచోడవరంలో భారీ ఎత్తున నిర్వహించిన ×మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. లక్షలాది మంది తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చిన ఈ సభతో రంపచోడవరం పసుపుమయమైంది. తల్లిదండ్రులే నిజమైన హీరోలు: చంద్రబాబుసభలో సీఎం చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. "పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులే నిజమైన హీరోలు. ప్రభుత్వం బడులు కడుతుంది, ఉపాధ్యాయులను ఇస్తుంది. కానీ పిల్లలను పుస్తకాల దగ్గర కూర్చోబెట్టాల్సిన బాధ్యత మీదే. ప్రతి పేదింటి పిల్లవాడిని ఇంజనీర్, డాక్టర్, కలెక్టర్ ను చేయాలన్నదే మా కల" అని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, డిజిటల్ సదుపాయాలతో పాటు ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. "మెగా పేరెంట్స్" ద్వారా ప్రతి తల్లిదండ్రిని విద్యలో భాగస్వామిని చేస్తామని చెప్పారు.

**గవర్నమెంట్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి... నారా లోకేష్‌మంత్రి**

నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో విప్లవం తీసుకొస్తున్నామన్నారు. "ఇంగ్లీష్ మీడియం, ఐబీ సిలబస్, ట్యాబ్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, స్కిల్ కోర్సులతో ప్రభుత్వ బడులను ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తయారు చేస్తున్నాం. తల్లిదండ్రులు, టీచర్లు, ప్రభుత్వం కలిస్తే ఏపీని విద్యలో నంబర్-1గా నిలుపుతాం" అని ప్రకటించారు. పసుపుమయమైన రంపచోడవరం సీఎం, మంత్రి రాకతో రంపచోడవరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు రాకతో జై చంద్రబాబు, జై లోకేష్" నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సభకు విచ్చేసిన అతిరథ మహారథులకు, లక్షలాది మంది ప్రజలకు ఎమ్మెల్యే శిరీష దేవి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# బుల్లెట్ ట్రైన్ కోసం టెండర్లు



న్యూఢిల్లీ : మూడో బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు పడింది. చెన్నై- బెంగళూరు మధ్య మొత్తం 306.2 కిలోమీటర్ల పొడవైన హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణానికి ముందు జరగాల్సిన పనుల కోసం టెండర్లను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ కారిడార్‌లో ప్రస్తుతం ఎనిమిది స్టేషన్లు ఉండగా.. తమిళనాడులోని చెన్నై సెంట్రల్, పూందమల్లి, పరందూర్, అరక్కోణం.. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు.. కర్ణాటకలోని కోలారు, కొడినహల్లి, వైట్‌ఫీల్డ్, బైయప్పనహల్లి. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తన సమగ్ర ప్రాజెక్టు నివేదికలో పరందూర్‌ను కూడా ఓ స్టేషన్‌గా ప్రతిపాదించింది. తాజాగా టెండర్ నోటిఫికేషన్‌లో పరందూర్‌ను భవిష్యత్తు స్టేషన్‌గా గుర్తించారు. చెన్నై- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్‌లో మూడు సొరంగాలు.. మిగతా మార్గం ఎలివేటెడ్‌గా ఉండనుంది. పెరంబూర్, కొలత్తూర్, ఐసీఎఫ్, గ్రాండ్ నార్తర్న్ ట్రంక్ రోడ్డు, పాడి, చెన్నై బైపాస్, తిరువళ్లూరు హైవే, అన్ననూర్, పూందమల్లి, అరక్కోణం ఈ ఎలివేటెడ్ మార్గం సాగుతుంది. అక్కడ నుంచి చిత్తూరు, కోలార్, కోడిహల్లి, వైట్‌ఫీల్డ్ మీదుగా బెంగళూరులోని బైయప్పనహల్లి వద్ద ముగుస్తుంది. ఈ హైస్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు వ్యయ అంచనా మొత్తం రూ. 18 వేల కోట్లు. అయితే, సవరించిన అలైన్‌మెంట్ స్టడీ రిపోర్ట్‌ను కాంట్రాక్టర్ సమర్పించిన తర్వాత తుది వ్యయం ఖరారవుతుంది. ప్రాజెక్టు కోసం 41 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. చెన్నై సెంట్రల్ స్టేషన్ వద్ద 1.5 కిలోమీటర్, ఆంధ్రప్రదేశ్‌లోని కౌండిన్య వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోని 11.8 కిలోమీటర్లు.. బెంగళూరు అర్బన్ ప్రాంతంలో 14.7 కిలోమీటర్ల మేర సొరంగాలు నిర్మించాలని ప్రతిపాదించారు. మొత్తం 28 కిలోమీటర్ల మేర రైలు భూగర్భంలోనే ప్రయాణిస్తాయి. ఈ కారిడార్‌ను 2035 నాటికి పూర్తి చేయాలనేది అధికారుల అంచనా. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత చెన్నై నుంచి బెంగళూరుకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం బెంగళూరు- చెన్నై మధ్య రైల్లో ప్రయాణానికి సుమారుగా 7 గంటల పడుతుండగా.. ఈ కారిడార్‌తో 3 గంటల వరకు సమయం తగ్గనుంది. నిబంధనల ప్రకారం తొలి స్టేషన్ చెన్నై సబర్బన్ స్టేషన్‌కు పశ్చిమంగా ఏర్పాటు కానుంది. అక్కడ నుంచి చెన్నై సెంట్రల్, పక్కనే మెట్రో స్టేషన్‌కు అనుసంధానం అవుతుంది.

## ప్రారంభానికే పరిమితమైన చెత్త నుంచి సంపద కేంద్రం

సి.బెళగల్ : సి.బెళగల్ మండలంలోని కొత్తకోట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రం ప్రారంభమైన కొద్ది రోజులకే మూతపడిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో రోజూ ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వాటిని తడి?పొడి చెత్తగా వేరు చేసి సేంద్రియ ఎరువు తయారు చేయడం, ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యంతో ఈ కేంద్రాన్ని నిర్మించారు. అయితే అధికారుల పర్యవేక్షణ, నిర్వహణ లోపం కారణంగా ఈ కేంద్రం ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వ్యర్థాలను సంపదగా మార్చే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ కొత్తకోట గ్రామంలో నిర్మించిన కేంద్రం ప్రారంభోత్సవానికే పరిమితమైపోవడంతో ప్రజల ఆశలు నీరుగారిపోయాయి. ప్రారంభ సమయంలో కొద్ది రోజుల పాటు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించి, అనంతరం పూర్తిగా నిలిపివేయడంతో భవనం మూతపడిన స్థితిలో కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. కేంద్రంలో తడి, పొడి చెత్త వేరు చేసే పనులు నిలిచిపోవడంతో గ్రామంలోని చెత్తను యథేచ్ఛగా ఇతర ప్రాంతాల్లో పడేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. దీంతో గ్రామ పరిశుభ్రత దెబ్బతింటోందని, వర్షాకాలంలో దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజాధనంతో నిర్మించిన ఈ కేంద్రానికి అవసరమైన నిర్వహణ లేకపోవడం వల్ల భవనం, యంత్రాలు, ఇతర సామగ్రి కూడా కాలక్రమేణా పాడైపోయే పరిస్థితి నెలకొన్నదని గ్రామస్థులు చెబుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఆస్తి వినియోగంలో లేకపోవడం బాధాకరమని వారు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అధికారులు కేంద్రం నిర్వహణపై దృష్టి సారించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేంద్రాన్ని క్రమం తప్పకుండా నిర్వహించి ఉంటే గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు సేంద్రియ ఎరువు తయారీ ద్వారా గ్రామానికి ఆదాయం కూడా సమకూరేదని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తిరిగి ప్రారంభించడంతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించి, యంత్రాలను మరమ్మతు చేసి, ఘన వ్యర్థాల నిర్వహణను పునఃప్రారంభించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ కేంద్రం ఎందుకు మూతపడిందనే అంశంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ కేంద్రాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు

## ఘనంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మెదక్ జులై 26(ప్రజాకలం ప్రతినిధి) ఘనంగా కొల్చారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై యాబన్నగారి రవితేజ



రెడ్డికి శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవితేజ రెడ్డికి సర్పంచులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, యువకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యూత్ ఐకాన్ నుంచి పైతర గ్రామ సర్పంచ్ గా గెలిచి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎదిగిన రవితేజ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆమె తెలిపారు. ప్రజల గుండెల్లో నిలిచిపోయిన రవితేజ రెడ్డిని నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండేలా ఏడుపాయల అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, నాయకులు శ్యామ్ రావు, పైతర మాజీ సర్పంచ్ సంతోష ఏల్లేశం,పోతంశెట్టిపల్లి సురేష్, సోమ నర్సింలు, నందు, మాజీ ఎంపిటిసి ఆదామ్( ఎల్లయ్య ), ఘనపూర్ శ్రీకాంత్, తుక్కాపూర్ రవీందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొరిటపాడు సెంటర్లో వెంకటాద్రి లాడ్జిపై టాస్క్ ఫోర్స్ దాడి

### పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, లాడ్జి యజమాని

గుంటూరు : గుంటూరు నగరం అరండల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరిటపాడు సెంటర్లో ఉన్న వెంకటాద్రి లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంపై, డీఎస్పీ డీఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ-2 పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ బృందం, అరండల్పేట పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. రూమ్ నెం. 204, 304లో పశ్చిమ బెంగాల్కు చెందిన ఇద్దరు మహిళలను గుర్తించి రక్షించారు. లాడ్జి యజమాని శ్రీనివాసరెడ్డిని అదుపులోకి తీసుకుని, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో అరండల్పేట శ్రీనగర్కు చెందిన లక్ష్మి వ్యభిచార నిర్వహణలో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. వాట్సాప్ ద్వారా మహిళల ఫోటోలు పంపించడం, లాడ్జి వివరాలు తెలియజేయడం, ఫోన్పే ద్వారా నగదు స్వీకరించడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. దాడి సమయంలో నిర్వాహకురాలు లక్ష్మి పరారీలో ఉండగా, ఆమె కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## మంగళగిరిలో కుంకీ ఏనుగులకు డిప్యూటీ సీఎం పవన్ స్వాగతం

మంగళగిరి : విజయనగరం, మన్యం జిల్లాల్లో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగుల గుంపుని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగుల్ని పంపిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పలమనేరు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్తున్న కుంకీ ఏనుగులకు మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద పవన్ స్వాగతం పలికారు. కుంకీ ఏనుగులకి చెరుకు గెడల్ని ఆహారంగా అందించారు. కుంకీలు జయంత్, అభిమన్యుకు పూలమాలలు వేశారు. ఈ రెండు కుంకీలను పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపునకు తరలిస్తారు. అక్కడి నుంచి అడవి ఏనుగులు సంచరించే ప్రాంతాలకు తీసుకెళ్లి వాటిని కట్టడి చేసేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారు.

## హిమాయత్ నగర్ లో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

హైదరాబాద్ : ఢిల్లీలో రాహుల్ గాంధీ పై దాడిని, విద్యార్థులపై లాఠీ చార్జీని, అరెస్టులను ఖండిస్తూ... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హిమాయత్ నగర్ కూడలి నుంచి హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. హిమాయత్ నగర్ వై జంక్షన్ నుండి హైదర్ గూడ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం అడుతుందని ఆరోపించారు. ప్రశ్న పత్రాలను కాపాడలేని నాయకులు , దేశాన్ని ఎలా కాపాడుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యార్థుల డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని ధర్మేందర్ ప్రధన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ధర్మేందర్ ప్రధన్ దిష్టిబొమ్మను దహనం చేసారు. పోలీసులు నిరసనకారులను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది.

## రూ.52.90 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కరీంనగర్ : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రాంచంద్రాపూర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులు రూ. 52.90 లక్షలతో చేపట్టనున్న ఈ సి.సి. రోడ్డు పనులకు నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ -వేణు, స్థానిక ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుపారీ గ్యాంగ్ అరెస్టు

నిర్మల్ : అంతర్ రాష్ట్ర సుపారీ హత్యల గ్యాంగ్ నె పోలీసులు అరెస్ట్ చేసారు. ఎస్పీ జానకి షర్మిల జిల్లా పోలీసు కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 14 వ తేదీన జిల్లా కేంద్రంలోని వైయస్సార్ నగర్ కాలనీలో అస్లాంఖాన్ అనే యువకుడిని సుపారీ గ్యాంగ్ హత్య చేసింది. సవతి తల్లి అన్వర్ బేగంతో అస్లాంకు అక్రమ సంబంధం వుంది. కొంతకాలం తరువాత ఇద్దరి మధ్య విబేధాలు రావడంతో గొడవలు మొదలయ్యాయి. దాంతో అన్వర్ బెగం అస్లాం హత్య కు మహారాష్ట్ర సుపారీ గ్యాంగ్ తో 6 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుంది. 50 వేల రూపాయల అడ్వాన్స్ ఇచ్చింది. హత్య ఘటన తరువాత పోలీసులు దర్యాప్తు లో భాగంగా ఆరుగురు రు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులనుంచి స్కార్పియో వాహనం. బైక్, రెండు కత్తులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## అవకాశవాద రాజకీయం చేస్తోన్న కాంగ్రెస్

ములుగు : విద్యార్థుల సమస్యల కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేస్తోందని బీజేపీ పార్టీ ఏటూరునాగారం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆరోపించారు. మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు.